నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ శనివారం 28-3-2020 RNI No.52865/93-Postal No\.H/SD/258/2018-20 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి :26 సంచిక: 208 పేజీలు: 4 వెల: రూ.1/-

బ్రహ్మకుమారీల ఆధ్యాత్మిక గురువు దాది జంకి కన్నుమూత

-సంతాపం ప్రకటించిన ప్రధాని మోడీ

మౌంట్ అబూ,మార్చి27(ఆర్ఎన్ఎ): బ్రహ్మకుమారీల ఆధ్యాత్మిక గురువుగా పేరొందిన రాజయోగిని దాది జంకి కన్నుమూశారు. రాజస్థాన్ మౌంట్ అబూలోని గ్లోబల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. 104 ఏళ్ల దాది జంకి ఉదర, శ్వాస సంబంధ సమస్యలు రావడంతో ఆమెకు గ్లోబల్ ఆస్పత్రికి తీసుకెళ్లారు. శుక్రవారం వేకువ జామున 2.10 గంటల సమయంలో కన్నుమూసినట్లు ఆస్పత్రి యాజమాన్యం అధికారికంగా ప్రకటించారు. దాది జంకి అత్మ దేవుడి ఒడిలోకి వెళ్లింది. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిద్దాం. అని ప్రకటించారు. దాది జంకి తన జీవనశైలితో వ్యక్తిగత జీవితానికి అవసర మయ్యే సూచనలందించి, ఎంతోమందికి వైద్యాన్నిచ్చారని బ్రహ్మకుమారీస్ సభ్యులు సంతాపంలో తెలిపారు. దాది జంకిమరణం పట్ల ప్రధాని మోడీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బ్రహ్మకుమారీల చీఫ్గా..దాది జంకి ఎంతో శ్రద్ధతో, బాధ్యతతో వ్యవహరించి సమాజ శ్రేయస్సు కోసం పాటుపడ్డారు. మహిళా సాధికారత కోసం ఎంతో శ్రమించారు. ఆమెను అనుసరిస్తోన్న ఫాలోవర్లకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా. ఓం శాంతి అని ప్రధాని మోడీ ట్వీట్ చేశారు.

5లక్షలు దాటిన కరోనా బాధితులు సంఖ్య

న్యూఢిల్లీ,మార్చి27(ఆర్ఎన్ఎ): ప్రపంచవ్యాప్తంగా కరోనా బాధితుల సంఖ్య 5లక్షలు దాటింది. ఇప్పటి వరకు ఈ మహమ్మారి బారిన పడి 22, 334 మంది మృతిచెందారు. కరోనా సంచి ఇప్పటి వరకు 1, 21, 214 మంది కోలుకున్నారు. అటు ఇటలీ, స్పెయిన్, అమెరికాలో మృతుల సంఖ్య పెరుగుతూనే ఉంది. ఇదిలా ఉండగా అమెరికాలో కరోనా నివారణకు భారీ బ్రైడెట్ కేటాయించింది. రూ. 1,500 లక్షల కోట్ల రూపాయలు కేటాయిస్తూ ప్రతిపాదించిన బిల్లుకు అమెరికా సెనేట్ ఆమోదం తెలిపింది. దీనికి ప్రజాప్రతినిధుల సభ ఆమోదం ఆమోదం తెలిపి..ట్రంప్ సంతకం చేస్తే అమల్లోకి వస్తుంది. కాగా ఈ నిధులను మెత్తం కూడా ఆస్పత్రుల నిర్మాణం, ఉపాధి కోల్పోయిన వారికి ఆర్థిక సాయం చేసేందుకు వినియోగించనున్నారు. అటు భారత్ కూడా కరోనా నివారణకు రూ 1.70లక్షల కోట్లు కేటాయించింది.

ప్రపంచవ్యాప్తంగా 22, 334 మంది మృతి

ప్రపంచవ్యాప్తంగా కరోనా కేసుల సంఖ్య 5,00,000 దాటింది. కరోనా భారీన పడి 24,070 మంది మృతి చెందారు. మన దేశంలో రోజురోజుకు కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య పెరుగుతోంది. తెలంగాణ రాష్ట్రంలో కరోనా బాధితుల సంఖ్య 45కు చేరగా ఏపీలో 11 మందికి కరోనా సోకింది. కేంద్రం కరోనా కట్టడి చర్యల్లో భాగంగా దేశవ్యాప్తంగా లాక్ డౌన్ను కఠినంగా అమలు చేస్తోంది. కానీ కొన్ని ప్రాంతాలలో ఈ నిబంధనలు సరిగ్గా అమలు కావడం లేదు.

భారతసంతతి బాలికకు వైరస్

వాటికన్లోని క్రైస్తవ మత పెద్ద పోప్ నివాస గృహ ఉద్యోగికి వైరస్ సోకింది. సింగపూర్లో భారత సంతతి బాలిక (3) వైరస్కు గురైంది. రాజప్రాసాదంలోని ఏడుగురు ఉద్యోగులు కొవిడ్ బారినపడటంతో మలేసియా రాజ దంపతులు స్వీయ క్వారంటైన్కు వెళ్లారు. ఇటలీలో గత నెల రోజుల్లో 67 మంది మత గురువులు చనిపోయారు. స్పెయిన్లో రోజు వ్యవధిలో మరో 665 మంది మృతి చెందారు. ఇటలీలో మృతుల సంఖ్య 8 వేలకు చేరింది. చైనాలో కొత్త కేసులేమీ నమోదు కాలేదు. కరోనా సంక్షోభం విషయంలో డబ్ల్యూహెచ్వో పూర్తిగా చైనాను వెనకేసుకు వచ్చిందని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మండిపడ్డారు. ఈ విషయంలో సంస్థ తీరుపై చాలామంది అనంతృప్తి ఉందన్నారు. కరోనాపై సమరంలో జి-20 దేశాల సమాన్య కీలక నిర్ణయం తీసుకుంది. ఆర్థిక అనిశ్చితి నివారణకు ప్రపంచ మార్కెట్లోకి 5 ట్రిలియన్ డాలర్లను జొప్పించనుంది. అమెరికా, ఇటలీ వంటి దేశాల్లో కరోనా వైరస్ వ్యాప్తి విషయంలో నిర్లక్ష్యం చేశారు. బ్రిటన్లో కూడా అలసత్వం ప్రదర్శించారు. మన దేశంలో కూడా అలసత్వమైందా అన్నది చెప్పలేం. జరిగిన అలస్యం గురించి మీమాంస చేయకుండా జరగబోయే దాన్ని గురించి ఆలోచించడం అవసరమని ఇవ్వబుణులు హెచ్చరిస్తున్నారు. ఆరోగ్య సంరక్షణ విషయంలో సింగపూర్, దక్షిణ కొరియాల్లో ప్రభుత్వం చాలా ముందంజలో ఉంది.

అమెరికాలో నర్సులు ఆందోళన

వాషింగ్టన్,మార్చి27(ఆర్ఎన్ఎ): అమెరికాలో నర్సులు ఆందోళన చేస్తున్నారు. కోవిడ్19 నుంచి రక్షణ పొందేందుకు ప్రొటెక్టివ్ సూట్లు కావాలంటున్నారు. దేశవ్యాప్తంగా సూట్లు, మాస్క్లు, గ్లౌజులు, గౌన్లు, కంటి అద్దాల కొరత ఉన్నట్లు నర్సులు ఆరోపిస్తున్నారు. డాక్టర్లకు కూడా కావాల్సినన్ని ప్రొటెక్టివ్ ఈక్విప్మెంట్ లేదంటున్నారు. పాత మాస్క్లను రిసైకిల్ చేసి వాడుతున్నట్లు వారు చెబుతున్నారు. తమను తాము రక్షించేందుకు ట్రాష్ బ్యాగ్లను శరీరంపై కప్పుకుంటున్నట్లు చెప్పారు. కోవిడ్19 పేషెంట్లకు వైద్య చికిత్సలు అందించాలంటే.. అనేక వైద్య పరికరాలు అవసరమని వారంటున్నారు. ఒకవేళ సర్లన ప్రొటెక్టివ్ ఈక్విప్మెంట్ లేకుంటే.. వైరస్ అందరికీ వ్యాపిస్తుందని నర్సుల యూనియన్ నాడ్ బొన్నీ క్యాస్టిల్లో తెలిపారు. గత కొన్ని నెలల నుంచి తాము ఈ డిమాండ్ చేస్తున్నట్లు ఆమె చెప్పారు. కోవిడ్19 రోగుల చికిత్సలో నర్సులే కీలక పాత్ర పోషించనున్నారు. వారిపైనే రోగుల భవిష్యత్తు ఆధారపడి ఉన్నది. నర్సులకు అనేక మంది సంఘీభావం తెలిపారు. వ్యక్తిగత సూట్లు లేనంత వరకు వైరస్ వ్యాప్తిని అరికట్టడం కష్టమే అని నర్సులు అంటున్నారు. కరోనా సంక్రమించిన వారి సంఖ్య ప్రపంచ వ్యాప్తంగా 5 లక్షలు దాటింది.

తమిళనాట పెరుగుతున్న కేసులు

ఒక్కరోజే ఆరు పాజిటివ్ కేసుల నమోదు

చెన్నై,మార్చి27(ఆర్ఎన్ఎ): తమిళనాడులో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య శరవేగంగా పెరుగుతున్నది. శుక్రవారం ఒక్కరోజే ఆరుగురు అనుమానితులకు కరోనా పాజిటివ్గా తేలింది. దీంతో ఆ రాష్ట్రంలో మొత్తం కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 35కు చేరింది. కాగా, తమిళనాడులో కేసుల సంఖ్య వేగంగా పెరుగుతుండటంపై అక్కడి అధికారులు ఆందోళన వ్యక్తంచేశారు. వైరస్ మరింత విస్తరించకుండా తగిన జాగ్రత్త చర్యలు చేపట్టారు.

కరోనా అప్‌డేట్స్‌పై సీఎం కేసీఆర్ ఆరా

వ్యాధి కట్టడిపై అధికారులతో సమీక్షలో
కేసులన్నీ విదేశాల నుంచి వచ్చినవారివే అన్న ఈటెల
తెలంగాణలో ఒక్క కేసూ లేదని వ్యాఖ్య
ప్రైవేట్ మెడికల్ కాలేజీ యాజమాన్యాలతో చర్చ

హైదరాబాద్,మార్చి27(ఆర్ఎన్ఎ): కరోనా వైరస్ నియంత్రణకు తీసుకుంటున్న చర్యలపై ముఖ్యమంత్రి కెసిఆర్ సంబంధిత అధికారులతో ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహిస్తున్నారు. ప్రగతి భవన్లో శుక్రవారం వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో సీఎం కేసీఆర్ సమావేశమయ్యారు. కరోనా వ్యాప్తి కట్టడిపై సీఎం సమీక్షించారు. కరోనా నియంత్రణకు రాష్ట్ర ప్రభుత్వం పకడ్డుదీ చర్యలు తీసుకుంటున్న విషయం తెలిసిందే. సీఎం కేసీఆర్ పిలుపు మేరకు ప్రజలందరూ స్వీయ నియంత్రణ పాటిస్తున్నారు. సామాజిక దూరాన్ని కూడా పాటించి.. కరోనా నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నారు. అలాగే ఇప్పటి వరకు పాజిటివ్ కేసుల సంఖ్య, రోగులకు అందుతున్న చికిత్సలపై ఆరా తీసారు. ఇదిలావుంటే రాష్ట్రంలో 26 రోజుల్లో 47 కరోనా పాజిటివ్ కేసులు నమోదు అయ్యాయని వైద్యారోగ్య శాఖ మంత్రి ఈటల రాజేందర్ స్పష్టం చేశారు. కరోనా బాధితుల్లో ఏ ఒక్కరూ కూడా విషమ పరిస్థితుల్లో లేరని ఆయన తేల్చిచెప్పారు. కోఠిలోని కమాండ్ కంట్రోల్ రూమ్లో వైద్యశాఖ ఉన్నతాధికారులు, ప్రయివేటు వైద్య కాలేజీల ప్రతినిధులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం మంత్రి ఈటల రాజేందర్ మీడియాతో మాట్లాడారు. మొదటి దశలో ప్రభుత్వ ఆస్పత్రులను వాడుకునేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. రాష్ట్రంలో 22 ప్రయివేటు వైద్య కళాశాలలు ఉన్నాయని, రెండో దశలో వాటిని వాడుకునేందుకు కాలేజీల ప్రతినిధులను కోరామని తెలిపారు. ప్రయివేటు వైద్య కళాశాలల్లోనూ అన్ని రకాల సదుపాయాలు ఉన్నాయని పేర్కొన్నారు. కరోనా చికిత్స అందించేందుకు ప్రయివేటు వైద్య కాలేజీలు సిద్ధంగా ఉన్నాయని మంత్రి స్పష్టం చేశారు. కరోనా బాధితుల కోసం 10 వేల పడకలు సిద్ధంగా ఉన్నట్లు రాష్ట్రంలోని ప్రైవేటు వైద్య కళాశాలల్లోనూ వైద్య సదుపాయాలు ఉన్నాయని రాష్ట్ర వైద్య శాఖ మంత్రి ఈటల రాజేందర్ తెలిపారు. ఇప్పటికే చికిత్స పొందుతున్న వారి పరిస్థితి నిలకడగా ఉందని, కొందరిని రెండు..మూడు రోజుల్లో డిస్చార్జి చేస్తామని చెప్పారు. త్వరలోనే కరోనా కట్టడి అవుతుందని ఆశిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా 22 ప్రైవేటు వైద్య కళాశాలలు ఉన్నాయని, వాటిని ఉపయోగించుకోనేందుకు అవకాశం ఉందన్నారు. మొదట ప్రభుత్వ ఆస్పత్రులను వాడుకొనేలా, రెండో దశలో ప్రైవేటు వైద్య కళాశాలలను వాడుకునేలా ప్రణాళికరూపొందించినట్లు వివరించారు. కరోనా చికిత్స అందించేందుకు ప్రైవేటు వైద్యకళాశాలలు వారంలో సిద్ధం కావాలని సూచించారు. ప్రైవేటు వైద్యులకు ప్రభుత్వమే వసతులు కల్పిస్తుందని తెలిపారు. బాధితుల కోసం 10వేల పడకలు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు.కరోనా బాధితుల్లో ఏ ఒక్కరూ విషమ పరిస్థితుల్లో లేరని చెప్పారు. వారికి ఇతరత్రా సమస్యలు కూడా లేవన్నారు. దేశం అబ్బురపడేలా అన్ని రకాలుగా పూర్తిస్థాయి సన్నద్ధతతో ఉన్నాం. ప్రజలకు భద్రత, ధైర్యం కల్పించడానికి ప్రభుత్వం వెనుకాడదని ఈటల తెలిపారు.

లాక్‌డౌన్ నేపథ్యంలో ఆర్‌బిఐ కీలక ప్రకటన

రివర్స్ రెపోరేటు 90 బేసిస్ పాయింట్లు
రెపోరేటు 75 బేసిస్ పాయింట్లు తగ్గింపు
ఈఎంఐలపై మూడు నెలల మారిటోయం
బ్యాంకుల షేర్లపై స్టాక్ మార్కెట్లు ప్రకంపనలు
ఆర్థిక స్థిరత్వం కోసం చర్యలు తీసుకుంటున్నాం
ప్రకటించిన ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత్ దాస్

ముంబై,మార్చి27(ఆర్ఎన్ఎ): ప్రపంచ ఆర్థిక వ్యవస్థ మందగమనంలోకి వెళ్లే ప్రమాదం ఉందని ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత్ దాస్ తెలిపారు. కరోనా వైరస్ వ్యాప్తి నేపథ్యంలో.. ప్రపంచదేశాల ఆర్థికస్థితి సరిగా లేదన్నారు. అయినా భారతీయ బ్యాంకింగ్ వ్యవస్థ సురక్షితంగా, బలంగా ఉందని ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత్ దాస్ అన్నారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ముసుముందు చాలా గడ్డు రోజులు ఉన్నాయని, కాగా అవి ఎక్కువ రోజులు ఉండవన్నారు. కానీ కఠినమైన వ్యవస్థలు మాత్రం ఆ గడ్డు పరిస్థితుల నుంచి గట్టెక్కుతాయని ఆయన తెలిపారు.కరోనా ప్రభావంతో భారత రిజర్వ్ బ్యాంక్ కీలక ప్రకటన చేసింది. రివర్స్ రెపోరేటు 90 బేసిస్ పాయింట్లు, రెపోరేటు 75 బేసిస్ పాయింట్లు తగ్గించడంతో రెపోరేటు 4.4 శాతానికి తగ్గింది ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత్ దాస్ తెలిపారు. ఆర్థిక స్థిరత్వం కోసం చర్యలు తీసుకుంటున్నామన్నారు. కాగా ద్రవ్యోల్బణం అదుపులోనే ఉందన్నారు. ప్రస్తుత పరిస్థితులను నిశితంగా పరిశీలిస్తున్నామని చెప్పిన ఆయన.. అవసరమైన చర్యలు ఎప్పటికప్పుడు తీసుకుంటామని తెలిపారు. అటు సర్లన సమయంలో ప్రభుత్వం సర్లన నిర్ణయం తీసుకుంటని చెప్పారు. కాబట్టి ప్రభుత్వం చేపట్టిన చర్యలకు సహకరిద్దామన్నారు శక్తికాంతదాస్. మార్కెట్లను ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నామని తెలిపారు. ఇదీలా స్టాక్ మార్కెట్లలో వచ్చిన ప్రకంపనలు బ్యాంకుల షేర్లపై పడినట్టు ఆయన తెలిపారు. కరోనా వైరస్ నేపథ్యంలో మార్కెట్లు దీర్ఘదృష్టయన్నారు. దీంతో కొందరు డిపాజిటర్లు బ్యాంకుల నుంచి డబ్బును ఉప్రా చేసుకున్నట్లు ఆయన చెప్పారు. డిపాజిట్ భద్రతను షేర్లతో పోల్చలేమన్నారు. కమర్షియల్ బ్యాంకులు, ప్రైవేటు బ్యాంకుల డిపాజిటర్లు ఆందోళన చెందవలసిన అవసరం లేదని దాస్ అన్నారు. డిపాజిటర్ల సొమ్ము భద్రంగా ఉన్నట్లు తెలిపారు. ప్రాంతీయ బ్యాంకులతో పాటు అన్ని కమర్షియల్ బ్యాంకులు, సహకార బ్యాంకులు, ఎన్బీఎఫ్సీలు .. ఈఎంఐలపై మూడు నెలల మారిటోయం పాటించనున్నట్లు చెప్పారు. కరోనా లాక్‌డౌన్‌తో భారతీయ ఆర్థిక వ్యవస్థ, స్టాక్‌మార్కెట్లు కొండ వణికి లోనైట్లు చెప్పారు. ఆర్థిక మందగమనం, కరోనా నేపథ్యంలో కీలక నిర్ణయాలు ప్రకటించారు. రుణ చెల్లింపురాలకు ఆర్బీఐ గవర్నర్ శుభవార్త చెప్పారు. వచ్చే మూడు నెలలు ఇఎంఐ చెల్లించకపోయిన పర్వాలేదని తెలిపారు. బ్యాంకులతో పాటు అన్ని ఫైనాన్స్ సంస్థలు అన్ని రకాల లోన్‌లపై మూడు నెలల పాటు వాయిదా వేయాలని శక్తికాంతదాస్ సూచించారు. హౌసింగ్‌లోన్లతో పాటు అన్ని రకాల రుణాలకు ఇది వర్తిస్తుందని చెప్పారు. అయితే ఇప్పుడు చెల్లించాల్సిన ఇఎంఐలు తర్వాత వీరియడ్‌లో ఎప్పుడైనా చెల్లించవచ్చుగాక. ఇఎంఐలు కట్టకపోయిన సిబిల్ స్కోర్‌పై ఎలాంటి ప్రభావం ఉండదని పేర్కొన్నారు. ఒకవేళ కొవిడ్19 కేసులు ఇలాగే పెరిగితే, అప్పుడు పరిస్థితి అందోళనకరంగా ఉంటుందన్నారు. సప్లై చైయిన్ దెబ్బతింటుందని, దాని వల్ల భారత వృద్ధి కుంటువడుతుందన్నారు. అయితే అంతర్జాతీయంగా ఇంధన ధరలు తగ్గడం వల్ల ఇది మన దేశానికి దోహదపడే అవకాశాలు ఉన్నట్లు ఆయన చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక మందగమనం ఏర్పడినట్లు గుర్తించామన్నారు. కరోనా వైరస్ లాక్‌డౌన్‌తో ఈ పరిస్థితి ఏర్పడిందన్నారు. సోషల్ డిస్టాన్సింగ్ లాంటి నియమాల వల్ల కూడా పరిస్థితి భయానకంగా ఉందన్నారు. ఆర్థిక వ్యవస్థ నెమ్మదిగా కోలుకుంటుందన్న ఆశలను కూడా కరోనా దెబ్బతీసిందన్నారు. అందుకే బ్యాంకు రుణాలపై మూడు నెలల మారిటోరియం విధిస్తున్నట్లు ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత్ దాస్ తెలిపారు. టర్మ్ లోన్లపై మూడు నెలల పాటు ఇన్‌స్టాల్మెంట్స్ ఏమీ తీసుకోవాల్సిన అవసరం లేదని ఆర్బీఐ చెప్పింది. రెపో రేటును 75 బేసిస్ పాయింట్లు కట్ చేస్తున్నట్లు శక్తికాంత్ దాస్ తెలిపారు. అన్ని బ్యాంకుల క్యాష్ రిజర్వ్ రేషియోలను కూడా తగ్గిస్తున్నట్లు ఆర్బీఐ గవర్నర్ వెల్లడించారు. వంద బేసిస్ పాయింట్ల నుంచి నెట్ డిమాండ్‌లో మూడు శాతానికి తగ్గించనున్నట్లు ఆయన చెప్పారు. ఈ నియమం ఏడాది పాటు వర్తించనున్నది. దీని ద్వారా బ్యాంకింగ్ వ్యవస్థలోకి 3.74 లక్షల కోట్లు పంపిస్తామన్నారు.

పారామెడికల్ సిబ్బందిలో భయాందోళనలు

మెల్లగా సెలవులతో జారుకుంటున్న ఉద్యోగులు
సూపరింటెండెంట్‌కు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు

హైదరాబాద్,మార్చి27(ఆర్ఎన్ఎ): కరోనా భయంతో గాంధీ ఆస్పత్రిలో పనిచేస్తున్న నర్సులు, అయాలు, సెక్యూరిటీ గార్డులు అందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎక్కడ ఈ వార్డు కారణంగా తాము బలవుతామో.. తద్వారా తమ కుటుంబానికి వ్యాధి సోకుతుందన్న భయం నెలకొంది. దీంతో పీరంతా స్వచ్ఛందంగా సెలవులపై వెళుతున్నారు. కరోనా వార్డులో పనిచేయలేమంటూ ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నర్సులు, ఆయాలు, పారిశుధ్య కార్మికులు అందరూ ఇలా ఇబ్బందులు పడుతున్నారా.... కరోనారోగులకు 24 గంటలూ సేవలందిస్తారా.... తమ జాగ్రత్తలకోసం ఎవరూ చెప్పరంటేల. ఇంతికెళ్తే భర్త, పిల్లలతో భయం. బయటకొస్తే కాలనీవాసులకు భయపడాల్సి వస్తోంది. ఆస్పత్రిలో నర్సులకు పూర్తిస్థాయిలో భద్రత కల్పించాలని ఆస్పత్రిలో పనిచేస్తున్న నర్సులు ప్రభుత్వాన్ని డిమాండుచేస్తూ ఆస్పత్రి సూపరింటెండెంట్‌కు లిఖిత పూర్వకంగా వినతి పత్రం సమర్పించారు. డ్యూటీ కోసం ఆస్పత్రికి వచ్చేందుకు తమ భర్తలు భైకులపై తీసుకొస్తున్నారని, వారు తిరిగొస్తుంటే పోలీసులు అర్థంతరం వ్యక్తం చేస్తున్నారని ఆవేదన చెందుతున్నారు. తమ భర్తలకు రవాణా పాసులు ఇవ్వాలని కోరుతున్నారు.

ప్రజల్లో కరోనాపై పెరుగుతున్న అవగాహన

పకడ్చుదీగా కొనసాగుతున్న లాక్‌డౌన్
రంగంలోకి దిగిన పోలీసులు..అవసరమైతే లాఠీలకు పని
పల్లె పట్టణా తేడాల్లేకుండా నిశ్శబ్ద వాతావరణం

హైదరాబాద్,మార్చి27(ఆర్ఎన్ఎ): కరోనా వైరస్ మరింత ప్రబలకుండా ఉండేందుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తలపెట్టిన లాక్‌డౌన్ జిల్లాల్లో ఆరోగ్యాల శుభ్రతం పకడ్చుదీగా కొనసాగుతోంది. కొన్ని నగరాలు విస్మరిస్తే అన్నిచోట్లా ప్రజలు అవగాహనతో సాగుతున్నారు. ప్రభుత్వం, అధికార యంత్రాంగం తగిన చర్యలు తీసుకుంటుండడంతో ప్రజల్లో కూడా అవగాహన పెరుగుతోంది. దీంతో సామాజిక దూరం పాటిస్తున్నారు. నిత్యావసరాలు, కూరగాయలు, మెడికల్ షాపులకు వస్తున్న జనం ఒక్కో మీటరు దూరం పాటిస్తున్నారు. పోలీసులు ముఖ్యమైన అన్నిచోట్ల పహారా కాస్తూ ప్రతిఒక్కరినీ గమనిస్తున్నారు. ఉల్లంఘనలకు పాల్పడ్డ చోట్ల పోలీసులు లాఠీలకు పనిచెబుతున్నారు. అయితే ఇంకా అవగాహన రావాలని, అనవసర పనులు పెట్టుకుని బయటకు వస్తున్నారని పోలీసులు అంటున్నారు. అయితే పోలీసులు మాత్రమే బాధ్యతాయుతంగా పనిచేస్తున్నారు. దీంతో కింద స్థాయి పోలీస్ సిబ్బందికి పూర్తిస్థాయిలో మాస్కులు, గ్లౌజులు, శానిటైజర్లు లేవు. దీంతో వారు ఆందోళన చెందుతున్నారు. అనుమానం వచ్చిన ప్రతిఒక్కరినీ పరిశీలనగా చూడాల్సిన నేపథ్యంలో పోలీసు సిబ్బందికి ఆధునిక మాస్కులు, పరికరాలు ఇవ్వాల్సి ఉంది. కొన్ని సందర్భాల్లో పారిపోతున్నవారిని, అసాంఘిక శక్తులను పట్టుకోవాల్సిన అవసరం ఉంటుంది. ఎవరికి కొవిడ్ వైరస్ ఉంటుందో, ఎవరికి ఉందదో తెలియని పరిస్థితి. ఈ పరిస్థితుల్లో తగిన పరికరాలు కల్పించాలని పోలీస్ సిబ్బంది కోరుతున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రాణాలకు తెగించి వైద్యసేవలు అందిస్తున్న వైద్య సిబ్బందికి సైతం మరింతగా రక్షణ ఇచ్చేలా పరికరాలు కల్పించడంతో పాటు, వారిలో అవగాహన, ధైర్యం కల్పించాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. అశ్యద్ధక్షదా కరోనా పాజిటివ్ కేసులు నమోదైన నేపథ్యంలో మరింత పకడ్చుదీ చర్యలు తీసుకోవాలని వైద్య నిపుణులు చెబుతున్నారు. మరోవైపు వ్యాపారులు కూరగాయల ధరలను మరింతగా పెంచడంతో వినియోగదారులు వాపోతున్నారు. కిరాణా సరుకులు సైతం ఆయా దుకాణాల్లో పూర్తిస్థాయిలో దొరకడం లేదు. అయితే పొగరాయుళ్లు మాత్రం ఇప్పటికీ తమ పద్ధతి మార్చుకోవడం లేదు. కూరగాయలు, కిరాణా దుకాణాలు, మెడికల్ షాపుల వద్ద యథేచ్ఛగా సిగరెట్లు తాగుతున్నారు. కోవిడ్ విషయంలోఇంత స్థాయిలో జాగ్రత్తలు తీసుకుంటున్న ప్రస్తుత తరుణంలో పొగరాయుళ్లు కనీసం బాధ్యత లేకుండా వ్యవహరిస్తుండడం పట్ల పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇకపోతే అర్బన్ ప్రాంతాల్లో వేలాది వాహనాలతో వేలాది వాహనాలతో నిత్యం రద్దీగా ఉండే పట్టణాల ప్రధానదారులు బదోరోజూ శుక్రవారం బోసిగోయాయి.. ముఖ్య ప్రాంతాల్లో వెలవెలబోయాయి.. దవాఖానలు, మెడికల్షాపులు, మార్కెట్లు, వ్యాపారసముదాయాల్లో మూతపడ్డా అవసరం మేరకు తెరుచుకుంటున్నాయి.. మండల కేంద్రాలు, పలలెల్లోనూ అవే దృశ్యాలు కనిపించాయి. ప్రవంచాన్ని వణికిస్తున్న కరోనా కట్టడికి ప్రధాని మోడీ, ముఖ్యమంత్రి కేసీఆర్ పిలుపునివ్వగా, ప్రజానీకం స్వచ్ఛందంగా ఇళ్లకే పరిమితమైంది. పల్లె, పట్టణం అనే తేడా లేకుండా ఎక్కడ చూసినా నిర్మానుష్య వాతావరణం నెలకొంది. ఉదయం నుంచే జిల్లాల్లో ఎక్కడ చూసిన రోడ్లన్నీ నిర్మానుష్యంగా కనిపించాయి. వ్యాపార, వాణిజ్య వర్గాలు స్వచ్ఛందంగా దుకాణ సముదాయాలను మూసివేశాయి. నిత్యం రద్దీగా ఉండే ప్రముఖ వ్యాపార కూడళ్లలో అడపాదడపా జనం కూరగాయాలు,మందుల కోసం బయటకు వస్తున్నారు. విధులు నిర్వహిస్తున్న పోలీసులు మినహా సాధారణ జనం కనిపించడంలేదు. అడపాదడపా వచ్చిన వాహనాలను పోలీసులు అడ్డుకుంటున్నారు. అధికార పార్టీ నేతలు కూడా రంగంలోకి దిగి ప్రజలకు హెచ్చరికలు చేస్తున్నారు.

ముందస్తు ఎండాకాలానికి తక్కువ అవకాశాలే

హైదరాబాద్, మార్చి 27:ప్రపంచాన్ని వణికిస్తున్న కోవిడ్-19 వ్యాప్తి అధిక ఉష్ణోగ్రతల్లో చాలా తక్కువగా ఉంటుందని శాస్త్రవేత్తలు స్పష్టం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో భారతదేశంలో ముందస్తు ఎండాకాలం వస్తే ఈ వైరస్ వ్యాప్తి సహజసిద్ధంగా తగ్గుముఖం పడుతుందనే అభిప్రాయం భారతీయుల్లో ఉంది. దీంతో ప్రస్తుతం అందరి దృష్టి ముందస్తు ఎండాకాలంపైనే ఉంది. కానీ ఇందుకు అవకాశాలు తక్కువగా ఉన్నాయంటూ భారత వాతావరణ శాఖ ముందస్తు అంచనాలు చెబుతున్నాయి.

లాక్‌డౌన్ ఉల్లంఘనలపై కేంద్రం సీరియస్

మరింత కఠినంగా వ్యవహరించనున్న కేంద్రం

న్యూఢిల్లీ,మార్చి27(ఆర్ఎన్ఎ): కేంద్ర లాక్‌డౌన్ ప్రకటించి పక్షగా చర్యలు తీసుకుంటున్నా ప్రజల్లో ఇంకా అవగాహన రావడం లేదు. సామాజిక దూరాన్ని పాటించడం లేదు. ఏదో కుంటి సాకులతో వీదుల్లోకి వస్తున్నారు. దీంతో మరింత కట్టుదిట్టమైన చర్యలకు కేంద్రం సన్నద్ధం అవుతోంది.

కొన్ని ప్రాంతాలలో ప్రజలు లాక్ డౌన్ నిబంధనలను పదేపదే ఉల్లంఘిస్తున్నారని తెలియడంతో కేంద్ర సంచలన నిర్ణయం తీసుకుంది. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ కఠిన నిబంధనలను జారీ చేసింది. ప్రజలు లాక్ డౌన్ నిబంధనలు ఉల్లంఘిస్తే రెండేళ్ల జైలు శిక్షతో పాటు జరిమానా విధిస్తామని హెచ్చరికలు జారీ చేసింది. అయితే కేంద్రం లాక్ డౌన్ నుంచి ఆసుపత్రులు, పాల డెయిలీలు, రేషన్ షాపులు, ఫ్రింట్ అండ్ అర్గోగ్య శాఖ ప్రజలు లాక్ డౌన్ ను ఉల్లంఘిస్తే కరోనా సామూహిక వ్యాప్తి జరిగే అవకాశం ఉందని హెచ్చరించింది. నిన్న హైదరాబాద్ లో ఒద్దరు డాక్టర్లకు పాజిటివ్ గుర్తించారు. అని తేలడంతో నగరంలో భయాందోళనలు గురువారం ఒక్కరోజులోనే 7 మంది నెలకొన్నాయి. పోలీసుల డాక్టర్లను కలిసిన ప్రాణాలు కోల్పోయారు. గడచిన 24 గంటల్లో దేశంలో 70 కొత్త కేసులు నమోదయ్యాయి. కేరళలో 137, మహారాష్ట్రలో 125, తెలంగాణ 45, కర్ణాటక 55, ఉత్తరప్రదేశ్ లో 42 కేసులు నమోదయ్యాయి. కేంద్ర ఆరోగ్య శాఖ కేసుల సంఖ్య పెరుగుతున్నా బాధితుల ఆరోగ్యం నిలకడగానే ఉందని చెబుతోంది. కేంద్ర లాక్ డౌన్ నుంచి ఆసుపత్రులు, పాలు డెయిలీలు, రేషన్ షాపులు, ఫ్రింట్ అండ్ అర్గోగ్య శాఖ ప్రజలు లాక్ డౌన్ ను ఉల్లంఘిస్తే కరోనా సామూహిక వ్యాప్తి జరిగే అవకాశం ఉందని హెచ్చరించింది. నిన్న హైదరాబాద్ లో ఒద్దరు డాక్టర్లకు పాజిటివ్ గుర్తించారు. అని తేలడంతో నగరంలో భయాందోళనలు గురువారం ఒక్కరోజులోనే 7 మంది నెలకొన్నాయి. పోలీసుల డాక్టర్లను కలిసిన ప్రాణాలు కోల్పోయారు. గడచిన 24 గంటల్లో దేశంలో 70 కొత్త కేసులు నమోదయ్యాయి. కేరళలో 137, మహారాష్ట్రలో 125, తెలంగాణ 45, కర్ణాటక 55, ఉత్తరప్రదేశ్ లో 42 కేసులు నమోదయ్యాయి. కేంద్ర ఆరోగ్య శాఖ కేసుల సంఖ్య పెరుగుతున్నా బాధితుల ఆరోగ్యం నిలకడగానే ఉందని చెబుతోంది. కేంద్ర లాక్ డౌన్ నుంచి ఆసుపత్రులు, పాలు డెయిలీలు, రేషన్ షాపులు, ఫ్రింట్ అండ్ అర్గోగ్య శాఖ ప్రజలు లాక్ డౌన్ ను ఉల్లంఘిస్తే కరోనా సామూహిక వ్యాప్తి జరిగే అవకాశం ఉందని హెచ్చరించింది. నిన్న హైదరాబాద్ లో ఒద్దరు డాక్టర్లకు పాజిటివ్ గుర్తించారు. అని తేలడంతో నగరంలో భయాందోళనలు గురువారం ఒక్కరోజులోనే 7 మంది నెలకొన్నాయి. పోలీసుల డాక్టర్లను కలిసిన ప్

నేటినిజం
శనివారం 28-3-2020

నందామ శరదః శతమ్..

తిరుమల తిరుపతి దేవస్థానములు– తితిదే– ఆర్ష్యర్యంలోని మొత్తం యాబయి ఒక్క దేవస్థానములు 'కరోనా' కాటునుంచి తప్పించుకొనడానికైతే వారం రోజులు మూతపడడం ప్రమాదాన్ని ప్రతిఘటించడంలో భాగం! నూట ఇరవై సంవత్సరాల చరిత్ర కలిగిన తిరుమల శ్రీ వేంకటేశ్వరుని ఆలయం లోకి భక్తుల ప్రవేశాన్ని కొన్ని రోజులు నిలిపి వేశారట! ఎందుకన్నది 'తితిదే'వారికి తెలియని విషయం. ఇలా దాదాపు రెండువేల ఏళ్ళకు తెలిసిన చరిత్రలో శ్రీవారి ఆలయంలోకి భక్తుల ప్రవేశాన్ని రద్దుచేయడం ఇది రెండవసారి మాత్రమే. అలయాలలో అనేక సంస్థలు మూతపడి ఉండడం 'కరోనా'–కోవిడ్ 19– భూతపు విశ్వవ్యాప్త వృత 'కుళ్ళాతి' కొనసాగుతున్న నిదర్శనం. దేశ ప్రజలు 'సంయమనం' పాటించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గురువారం ఇచ్చిన పిలుపునకు ఇదంతా నేపథ్యం! "సాధ్యమయినంతసేపు 'ఏకాంతం'లో ఉండడం జనం పాటించదగిన సంయమనం"అన్నది నరేంద్ర మోదీ ధ్వనియంచేసిన వాస్తవం! ప్రయాణాలు, బహిరంగ కలయికలు బాగా తగ్గిపోవాలన్నది 'కరోనా'ను ప్రతిఘటించే చర్యలలో ప్రధానమైన కార్యక్రమం. ఈ 'ఏకాంతం'లో భాగంగా ప్రజలు ఆదివారంనాడు ఉదయం ఏడునుంచి రాత్రి తొమ్మిది గంటల వరకు– పదునాలుగు గంటలపాటు– తమ ఇళ్లలోనే ఉండిపోవాలన్నది ప్రధాని చెప్పిన హితవు. ఈ 'ప్రజల కర్త్యూ' ప్రజలు పాటించవలసిన భౌతిక బౌద్ధిక సంయమనంలో భాగం! ఆదివారం బయట తిరగకుండా ఇళ్లలోనే ఉండడం భౌతిక 'సంయమనం'! బయట అమ్మే నానావిధములైన కాలుష్య కారకమైన 'కిరాయి' తిండి తినాలన్న 'వాంఛ'ను ఆ ఒక్కరోజైనా అమలుజరుపకపోవడం బౌద్ధిక సంయమనం! పదార్థాలు దొరకవేమోనన్న భయానికి లోనుకాకపోవడం కూడ బౌద్ధిక సంయమనం! ఈ అనవసరం భయంతో అహేర పదార్థాలను, నిత్యావసరాలను అమితంగా కొని, నిలువచేయవద్దన్నది మోదీ చెప్పిన హితవు. అమితంగా కొనకపోవడం, నిలువ చేయకపోవడం బౌద్ధిక మానసిక సంయమనం. దేశ ప్రజల ఆరోగ్య పరిరక్షణకోసం అహర్నిశలు అవిరళ కృషిచేస్తున్న వైద్యులకు, ఆరోగ్య సిబ్బందికి ఆదివారం సాయం త్రం ఐదు గంటల ఐదు నిముషాలకు అందరూ కృతజ్ఞతను వ్యక్తంచేయా లన్నది ప్రధానమంత్రి చేసిన మరో విజ్ఞప్తి! ప్రతి కుటుంబంవారు ఆ సమయంలో మిద్దెలనెక్కి లేదా ఇళ్లముందు నిలబడి కరతాళ ధ్వనులతో ఈ కృతజ్ఞతను ఆవిష్కరించడం మోదీ అభిమతం...ఇలా అనివార్యం అయినప్పుడు 'సంయమనం' – రిప్లయింట్– పాటించడం భాగుంది. ఆదివారం పగలంతా, రాత్రి తొమ్మిది గంటల వరకు ఇళ్లలోనుంచి బయటికి రాకపోవడం, ప్రయాణాలు చేయకపోవడం 'సంయమనం'. కానీ 'పప్పికళ'అయినప్పుడు 'జావి'ని తప్పనిట్లుగా 'సంయ మనం' పాటించడంవల్ల తత్కాల ప్రయోజనం పాక్షికంగా సిద్ధించవచ్చు! కానీ శాశ్వత ప్రాతిపదికపై 'సంయమనం' జీవనస్థితం అయినప్పుడు భౌతిక రుగ్మతలను, సామాజిక రుగ్మతలను, బౌద్ధిక మానసిక రుగ్మతలను కూడ నిరోధించవచ్చు. భారతీయుల భారతీయ పద్ధతులలో భారతీయుల జీవనిత సమయంలో మనదేశం ఆరోగ్యవంతంగా జీవించింది. కానీ ప్రస్తుతం 'చదువుల స్థాయి' పెరిగినకొద్దీ విద్యావంతులలో భారతీయత స్థాయి తగ్గిపోతోంది! పాశ్చాత్య భావ నిబద్ధత పెరుగుతోంది! నిద్ర లేచిందే మొదలు... కడగని కాళ్లకున్న 'బూట్ల'నుంచి వెలువడు తున్న కాలుష్యాన్ని ఆఘ్రాణిస్తూ నిలబడి నానా కల్తీ తిండినీ మెక్కడం తరువాతి దశ! నరేంద్ర మోదీ చెప్పిన తాత్పాలక 'సంయమనం' భారతీయ 'ులలో అత్యధికుల జీవన వ్యవస్థనుంచి శాశ్వతంగా వైదొలగిపోయి ఉంది! శౌచక్రియకు నీరు ఉపయోగించని అమెరికా వాళ్లలాగ, బరోప్ా వాళ్లలాగ మన "విద్యారిత, సంపన్న, బిబుధ దైత్య" జనాలు ఉదయాన్ని ప్రారంభిస్తున్నారు. 'కరోనా' రోగ క్రిములు విదేశాలనుంచి వ్యాపిస్తున్నాయి. ఇది తాత్కాలికం. దురాచార రోగక్రిములు బరోప్రానుంచి, అమెరికానుంచి దశాబ్దుల తరబడి వ్యాపించాయి. సూర్యోదయం కంటే ముందు నిద్ర లేచి భూమికి నమస్కరించడం మానవ జీవనవ్యవస్థను ప్రక్ర తితోనూ స్వ్రకృతితోనూ నిరంతరం అనుసంధానం చేస్తున్న అనాది భారతీయత!

అగ్రరాజ్యంలో కరోనా విలయం

హైదరాబాద్, మార్చి 27:అగ్రరాజ్యం అమెరికాను కరోనా వైరస్ ఆకస్మికంగా కుదిపివేస్తోంది. ఏ ఒక్క వర్గాన్ని, రంగాన్ని వదలకుండా యూఎస్‌ను విలయతాండవం చేస్తోంది. చైనా తిట్టి పోసిన అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఇప్పుడు తమ దేశంలో కరోనా విలయం సృష్టిస్తున్న గట్టి చర్యలు తీసుకోలేక పోయారు. అలాగే లాక్‌డౌన్‌ను కూడా గట్టిగా అమలు చేయని కారణంగా ఫలితం అనుభవిస్తున్నారు. చైనాను మించి మరణాల సంఖ్య నమోదు కావడం ప్రపంచాన్ని ఆందోళనకు గురిచేస్తోంది. అత్యంతాధునిక దేశంగా పేరుగడించిన అమెరికా ఇమ్యాడు కరోనా ధాటికి గడగడలాడుతోంది. ముందస్తు చర్యలు తీసుకోవడంతో పాటు, ప్రజలను ఇళ్లకే పరిమితం చేయడం లో మార్గిగా విఫలమయ్యాందన్న విమర్శలు వస్తున్నాయి. శుక్రవారం ఉదయం నాటికి అందిన సమాచారం ప్రకారం ఆ దేశంలో కరోనా కేసుల సంఖ్య 85,594కు చేరి చైనాను అధిగమించింది. అలాగే 1,300 మంది ప్రాణాలు కోల్పోయారు. అమెరికాలో గురువారం ఒక్కరోజే 17వేలకు పైగా కరోనా పాజిటివ్ కేసులు నమోదు కావడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ఇక వాణిజ్య రాజధానిగా పేరొందిన న్యూయార్క్‌లో వైరస్ తీవ్రత రోజురోజుకూ విజృంభిస్తోంది. మరోవైపు చైనీస్ కట్టడిచేయడంలో అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ పూర్తిగా విఫలమయ్యారనే విమర్శలు తీవ్రంగా వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా దేశ వ్యాప్తంగా లాక్‌డౌన్ ప్రకటించకపోతే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు ఎదుర్కొవాల్సి ఉంటుందని వివిధ రాష్ట్రాల ప్రతినిధులు, వైద్యులు అభిప్రాయపడుతున్నారు. తమకేమీ కాదులే అన్న ప్రజల నిర్లక్ష్యం కూడా కరోనా విజృంభణకు కారణంగా చెప్పుకోవాలి. ప్రపంచవ్యాప్తంగా మరణమృదంగం మోగిస్తుంటే తమకేమీ కాదన్న నిర్లిప్తత అలు పాలకుల్లో ఇటు ప్రజల్లో కొట్టొచ్చినట్టుగా కనిపిస్తోంది.

విచ్చలవిడిగా ప్రజలు బయట తిరగడంతో ఈ దుస్థితి దాపురించింది. మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా కుటుంబం సైతం స్వీయ గృహనిర్బంధంలోకి వెళ్లారు. కరోనా వైరస్ పురుడుపోసుకున్న చైనాను అమెరికా అధిగమించడంతో ఆ దేశ వాసులు తీవ్ర భయాందోళనకు గురువుతున్నారు. చైనాలో ఇప్పటి వరకు 81,340 కేసుల నమోదు అవ్వగా.. ఆ సంఖ్యను అమెరికా అధిగమించింది. మొత్తంగా కరోనా వైరస్ అగ్రరాజ్యాన్ని వణికిస్తున్నది. కరోనా పాజిటివ్ కేసుల్లో చైనాను అమెరికా దాటేసింది.వైరస్ నియంత్రణ విషయంలో ట్రంప్ ప్రభుత్వం విఫలమైనట్టు ఆరోపణలు వస్తున్నాయి. త్వరగానే దేశం మళ్లీ గాడిలో పడుతుందని ట్రంప్ అన్న మాటల్లో వాస్తవం లేదన్న వైరస్ తీవ్రతలో రోజురోజుకూ విజృంభిస్తోంది. మరోవైపు చైనీస్ కట్టడిచేయడంలో అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ పూర్తిగా విఫలమయ్యారనే విమర్శలు తీవ్రంగా వినిపిస్తున్నాయి. అన్ని రాష్ట్రాల్లో కరోనా పరీక్షలు జరుగుతున్నట్లు ఉచ్చార్భాటం చేస్తుండడం మైక్ పెన్స్ తెలిపారు. దేశవ్యాప్తంగా 552000 పరీక్షలు చేసినట్లు చెప్పారు. ఏప్రిల్ 12వ తేదీన, ఈస్టర్ సందర్భంగా అన్ని అంక్షలను ఎత్తివేయాలనుకున్నట్లు ట్రంప్ తెలిపారు. అయితే వైరస్ విస్తృతంగా ప్రజలుతున్న నేపథ్యంలో ఆ ప్లాన్ బెదిరిళ్లాటల ఉన్నది. నిరుద్యోగులమయిన చాలా మంది అమెరికన్లు రిజాల్టు ఫైల్ చేస్తున్నారు. 33 లక్షల మంది నిరుద్యోగ భృతి కావాలంటూ దరఖాస్తు పెట్టుకున్నారు. త్వరలోనే అన్ని రాష్ట్రాలకు సాయిజక దూరంపై సూచనలు రిలీజ్ చేయనున్నట్లు ట్రంప్ తెలిపారు. మరోవైపు అమెరికాలో ఇద్దరు పట్టణప్రతినిధులకు కరోనా వైరస్ సోకింది. రిపబ్లికన్ నేత మారియా డియాజ్ బలార్డ్, డెమొక్రటిక్ నేత జన్ చెక్ అడమ్స్‌లు కరోనా పరీక్షలో పాజిటివ్‌గా తేలారు. ఫ్లోరిడాకు చెందిన మారియా డియాజ్.. వైరస్ సోకిన తొలి అమెరికా నేతగా నిలిచారు. డియాజ్ జ్వరం, తలనొప్పితో బాధపడుతున్నారు. బధవారం నిర్వహించిన పరీక్షలో ఆయనకు కోవిడ్19 సోకినట్లు తేలింది. దీంతో వాషింగ్టన్ డీసీలో ఉన్న తన అపార్ట్‌మెంట్‌లో క్వారెంటైన్ అయినట్లు డియాజ్ ఓ ప్రకటన రిలీజ్ చేశారు. గత శనివారం తనకు స్వల్ప జలుబు లక్షణాలు నమోదు అయినట్లు కూడా జన్ చెక్ అడమ్స్ తెలిపారు. తాను కూడా సెల్ఫ్ క్వారెంటైన్ అయినట్లు అడమ్స్ చెప్పారు. ఈ నెల మొదట్లో అమెరికా తన సరిహద్దులను ఇటలీ సహా యూరోపియన్ యూనియన్ దేశాలకు కూడా మూసివేస్తున్నట్లు ప్రకటించినవుడు.. ఇటలీకి తాము వైద్య బృందాలు, సరఫరాలను పంపిస్తున్నట్లు చైనా ప్రభుత్వం ప్రకటించింది. ఇటలీలో ఇప్పుడు కరోనావైరస్ మహమ్మారిలా వ్యాపిస్తోంది. ఇరాన్, సెర్బియాలకు కూడా చైనా సాయం పంపించింది. ఇది తెర వెనుక జరుగుతున్నసహకార యుద్ధాలకు సంకేతం. ఈ సంక్షోభం నుంచి బయటపడి, అంతర్జాతీయ శక్తిగా తన హోదాను పునరుద్ధరించుకోవటానికే చైనా తాపత్రయపడుతోంది. నిజానికి ఈ యుద్ధంలో అమెరికా అస్తవ్యవస్థం చేసి ఓడిపోతోంది. అలస్యంగా ఒక చిన్న అమెరికా మైమానికపై వైద్య సదుపాయాన్ని పంపించటం వల్ల సమీకరణాలు మారేమేమో తెలుసు. వైద్యపరంగా ఎంతగానో అభివృద్ధి చెందిన అమెరికాలో సామాజిక దూరం పాటించాన్న నిబంధనలను పాతరేసింది. అందుకే ఫలితం అనుభవిస్తోంది. ఇప్పటికైనా దేశవ్యాప్తంగా లాక్‌డౌన్ ప్రకటించి ప్రజలను ఇళ్లకే పరిమితం చేయకపోతే పరిస్థితి చేయిదాటిపోయేలా ఉంది. చైనాను నిందిస్తూ వాచాలత్వం ప్రకటించుకున్న ట్రంప్ దేశంలో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడంలో విఫలమయ్యారన్నది మరణాల సంఖ్యను బట్టి తెలుస్తోంది. ఇప్పటికే ఆలస్యం జరిగింది. మరింత ఆలస్యం చేయకుండా ముందుకు సాగకపోతే మరింత మప్పు తప్పదని అగ్రరాజ్యం గుర్తించి కఠిన చర్యలకు ఉపక్రమించాలి.

కరోనా దాడితో వణుకుతోన్న అమెరికా

83,500 పాజిటివ్ కేసులు నమోదు
1300కు చేరిన మరణాల సంఖ్య

వాషింగ్టన్,మార్చి27(ఆర్ఎన్ఎ): కరోనా వైరస్ అగ్రరాజ్యాన్ని వణికిస్తున్నది. కరోనా పాజిటివ్ కేసుల్లో చైనాను అమెరికా దాటేసింది. అమెరికాలో 83,500 పాజిటివ్ కేసులు నమోదు అయ్యాయి. ఇప్పటి వరకు దాదాపు 1300 మంది మరణించారు. చైనాలో 81,782 మందికి, ఇటలీలో 80 వేల 589 మందికి కరోనా వైరస్ సంక్రమించింది. జాన్స్ హాప్‌కిన్స్ యూనివర్సిటీ ఈ లెక్కలు వెల్లడించింది. కానీ అమెరికాలో వైరస్ వల్ల మరణించిన వారి సంఖ్య తక్కువే ఉన్నది. చైనాలో ఇప్పటి వరకు వైరస్ వల్ల 3291 మంది, ఇటలీలో 8215 మంది మరణించారు. మరోవైపు ఇటలీలోనూ పాజిటివ్ కేసుల సంఖ్య విపరీతంగా పెరుగుతోంది. కాలిఫోర్నియా, నియాబెల్‌లలో కరోనా కేసులు పెరుగుతున్నాయి. ఇక్కడ లాక్‌డౌన్ కొనసాగుతోంది. ఇటలీలో 80,589, స్పెయిలో 57,786, జర్మనీ 43,938 కేసులు నమోదు అయ్యాయి. ఇక అత్యధిక మరణాలతో ఇటలీ చిగురుటాకులా వణుకుతోంది. ఇటలీలో 8,215, స్పెయిన్ 4,365, చైనా 3,292, ఇరాన్ 2,234 మరణాలను నమోదు అయ్యాయి. దీంతో ప్రపంచవ్యాప్తంగా మృతుల సంఖ్య 24 వేలుకు పైగా దాటిపోయింది. ఇక భారతీలో 727 పాజిటివ్ కేసులు నమోదు కాగా, మృతులసంఖ్య 16కు చేరింది. అమెరికాలో వైరస్ వల్ల మరణించిన వారి సంఖ్య తక్కువే ఉన్నది. ఇకపోతే ప్రపంచ వ్యాప్తంగా కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 5 లక్షలు దాటింది. గురువారంతో 22 వేల మందిపైనే మృతి చెందారు. వైరస్ రోగుల సంఖ్య పోటాపోటీతుందటంతో అమెరికా, యునైటెడ్ కింగ్‌డమ్ ల్లో ఆసుపత్రులు కిటకిటలాడుతు న్నాయి. కేసులు 75వేల మించదంతో అమెరికాలో అయితే మూసివేసినవాటిని సైతం తిరిగి తెరుస్తున్నారు. న్యూయార్క్ నగరంలో సిటీ కన్వెన్షన్ సెంటరేను తాత్కాలిక ఆసుపత్రి చేశారు. లూసియానాలో పార్కులను బసోలేషన్ కేంద్రాలుగా వినియోగిస్తున్నారు. బ్రిటన్ రాజధాని లండన్‌లో ఓ సూపేత మందిరాన్ని 4 వేల పడకల ఆసుపత్రిగా మార్చేశారు. ఫిలిప్పీన్స్‌లోనూ ఇదే పరిస్థితి నెలకొంది. ఆసువత్రులు నిండిపోతుండటం, రక్షణ సామగ్రి లేకపోవడంతో దేశంలో 9 మంది వైద్యులు మృతి చెందారని అధికారులు తెలిపారు.

అగ్రరాజ్యం అమెరికాలో ప్రకంపనలు పుట్టిస్తోంది. ఈ ప్రాణాంతక వైరస్ ధాటికి ఇప్పటికే అక్కడ 1300 మంది మరణించగా.. 85 వేల మందికి పైగా కరోనా బారిన పడినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో అంబున్నాథ్ తీవ్రత గురించి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌తో చర్చలు జరుపనున్నట్లు గురువారం వెల్లడించారు. శుక్రవారం రాత్రి 9 గంటలకు జిన్‌పింగ్‌కు ఫోన్ చేసి మాట్లాడతానని వత్రికా సమావేశంలో తెలిపారు. చైనాలోని వుహాన్ పట్టణంలో పురుడు పోసుకున్నట్లుగా భావిస్తున్న కరోనా ప్రపంచ దేశాలకు విస్తరిస్తున్న విషయం తెలిసిందే. అయితే చైనా దీనిని తేలికగానే కట్టడి చేసిన.. ఇటలీ, స్పెయిన్‌లలో మాత్రం భారీగా ప్రాణ నష్టం సంభవిస్తోంది.

ఆ దేశాల తర్వాత అమెరికాలోనే అత్యధికంగా కరోనా పాజిటివ్ కేసులు నమోదుకావడం. ఈ నేపథ్యంలో ఇప్పటికే కరోనాను చైనా వైరస్ అంటూ మాటల యుద్ధానికి దిగిన ట్రంప్... ఆశ్చాగా గురువారం మరోసారి అదే విషయానికి కట్టుబడి ఉన్నామని స్పేష్టాన్నారు. అంతేకాదు చైనాలో కరోనా కేసుల సంఖ్య తగ్గిందన్న వార్తలపై సందేహాలు వ్యక్తం చేశారు. అమెరికా సైనికులే తమ దేశంలో కరోనాను వ్యాప్తి చేశారంటూ చైనా చేసిన వ్యాఖ్యలను తాను తిప్పికొట్టానన్నారు. వాళ్లు ఈ విషయాన్ని గట్టిగా విశ్వసిస్తే.. ఆ సంగతేంటో చూస్తానని పేర్కొన్నారు. ఏదేమైనా చైనాతో తమకు సత్సంబంధాలు ఉన్నాయని.. కరోనా గురించి జిన్‌పింగ్‌తో చర్చిస్తానని తెలిపారు. ఈ నేపథ్యంలో కరోనా వైరస్ నివారణ చర్యలతో పాటు వాణిజ్య ఒప్పందం గురించి కూడా ఇరు దేశాధినేతలు చర్చలు జరిపే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.

చైనాతో చర్చించనున్న ట్రంప్

మహమ్మారి కరోనా వైరస్

..నాగర్‌కర్నూలులో ప్రజలు గుమికూడడంపై అప్రమత్తం చేస్తున్న ఎమ్మెల్యే జనార్దన్ రెడ్డి

తెలుగు వారు ఇబ్బంది పడకుండా చూడండి: వెంకయ్య

న్యూఢిల్లీ,మార్చి26(ఆర్ఎన్ఎ): తెలుగు రాష్ట్రాల గవర్నర్లతో ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు ఫోనలో మాట్లాడారు. పొరుగు రాష్ట్రాల్లో ఇబ్బందులు పడుతున్న తెలుగు విద్యార్థులను..స్వగ్రామాలకు తీసుకొచ్చేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. కరోనా నేపథ్యంలో వారు ఇబ్బందులకు గురికాకుండా చూడాలన్నారు.

15 రోజులకు సరిపడా సరుకులు అందుబాటులో ఉండాలి

నిత్యావసర వస్తువుల ధరలు పెంచి విక్రయిస్తే ఫోన్ చేయండి

అధికారులతో సమీక్షించిన మంత్రి కొప్పుల ఈశ్వర్

పెద్దపల్లి,మార్చి27(ఆర్ఎన్ఎ): రాష్ట్రంలో కరోనా వైరస్ కట్టడికి ప్రభుత్వం పకడ్బంధీ చర్యలను చేపట్టినట్లు సంక్షేమశాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ తెలిపారు.15 రోజులకు సరిపడా సరుకు నిల్వలు జిల్లాలో అందుబాటులో ఉంచేలా చూడాలన్నారు. పట్టణాలు, గ్రామ పంచాయతీల్లో పారిశుద్ధ్య నిర్వహణకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. లాక్‌డౌన్ అమలు, కరోనా వైరస్ నివారణపై మంత్రి పెద్దపల్లి కలెక్టరేట్‌లో ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ప్రజలకు అవసరమైన నిత్యావసర సరుకులు అందుబాటులో ఉన్నాయన్నారు. కాగా ధరల నియంత్రణకు చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులను ఆదేశించారు. నిత్యావసర వస్తువుల ధరలు పెంచి విక్రయిస్తే ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలన్నారు. సరుకుల రవాణాకు ఎటువంటి ఆటంకం కలగకుండా పోలీసు అధికారులు చూడాలన్నారు. విదేశాల నుండి వచ్చినవారు ఇంట్లలో ఉండకుండా బయట సంచరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలంతా కోవిడ్–19 తీవ్రతను గమనించి సహకరించి పాటించాలన్నారు. వృద్ధిగత పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. జిల్లావ్యాప్తంగా అనుమానితులను గుర్తించడానికి 389 బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు 148 మంది విదేశాల నుండి 249 మంది ఇతర రాష్ట్రాల నుండి వచ్చారన్నారు. వీరందరికి స్వౌయిలు చేసి గృహ నిర్బంధంలో ఉంచినట్లు తెలిపారు. అధికారులు ఎవ్వరికయ్యరు వీరిని పర్యవేక్షించాలన్నారు. గ్రామస్థాయిలో ధాన్యం కొనుగోలు చేయడానికి 290 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. రేషన్ బియ్యం పంపిణీకి పటిష్ట చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో దయల్ 100కు ఫోన్ చేసి తెలపాల్సిందిగా సూచించారు. ఈ సమావేశంలో పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధు, అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ, పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి, రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్, రామగుండం మేయర్ అనిల్, జిల్లా ఆరోగ్యశాఖాధికారి డా.పి.సుధాకర్, పౌరసరఫరాల అధికారి వెంకటేష్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

అఫ్ఘాన్‌లో గురుద్వారాపై దాడి అమానుషం- సిక్కు కమిటీ

న్యూఢిల్లీ,మార్చి27(ఆర్ఎన్ఎ): అఫ్ఘానిస్థాన్‌లో గురుద్వారాపై ఆత్మాహతి దాడిని ఆల్ పార్టీస్ సిక్కు కోఆర్డినేషన్ కమిటీ (ఎపీఎస్సీసీ) తీవ్రంగా ఖండించింది. ఈ దాడి అమానుషమని మండిపడింది. ప్రపంచవ్యాప్తంగా ఏ దేశంలో చూసినా మైనారిటీలపై దాడులు జరుగుతూనే ఉన్నాయని, ఇలాంటి దాడులు జరగకుండా ప్రభుత్వాలు రక్షణ కల్పించాలని సిక్కు కోఆర్డినేషన్ కమిటీ డిమాండ్ చేసింది. అమాన వీయంగా దాడులకు పాల్పడి అమాయకుల ప్రాణాలు తీయడం ప్రపంచ శాంతి సూత్రానికి విఘాతం కలిగిస్తుందని ఆల్ పార్టీస్ సిక్కు కోఆర్డినేషన్ కమిటీ చైర్మన్ జగ్మోహన్ సైనా అభిప్రాయపడ్డారు. బధవారం ఒక ఆత్మాహతి బాంబర్ కాబూల్‌లోని గురుద్వారాలో చొరబడి తనను తాను పేల్చుకున్న సంగతి తెలిసిందే. ఈ దాడిలో 25 మంది సిక్కు సోదరులు మృతిచెందారు. మరో ఎనిమిది మంది తీవ్రంగా గాయపడ్డారు.

కరోనా నిరోధానికి సోషల్ డిస్టెన్స్ అవసరం: లవ్ అగర్వాల్

న్యూఢిల్లీ,మార్చి27(ఆర్ఎన్ఎ): కరోనా వైరస్ వల్ల కమ్యూనిటీ ట్రాన్స్‌మిషన్ జరగడం లేదని కేంద్ర ఆరోగ్యశాఖ సంయుక్త కార్యదర్శి లవ్ అగర్వాల్ తెలిపారు. వృక్షల నుంచి సమూహానికి వైరస్ సోకుతున్న ఎటువంటి ఆధారాలు లేవని అయన స్పష్టం చేశారు. ప్రభుత్వం ఇచ్చిన సూచనలు పాటిస్తే కమ్యూనిటీ ట్రాన్స్‌మిషన్ ఉండదన్నారు. మీడియాతో ఆయన మాట్లాడుతూ.. ఇండియాలో సోషల్ డిస్టాన్సింగ్ పాటిస్తే.. వైరస్ వ్యాప్తి కాదన్నారు. గత 24 గంటల్లో దేశంలో 42 కొత్త కరోనా కేసులు నమోదు అయ్యాయని, నలుగురు మృతిచెందినట్లు ఆయన తెలిపారు. మొత్తం పాజిటివ్ కేసుల సంఖ్య 649కి చేరుకున్నది. ప్రాథమికంగా మాత్రం వైరస్ వ్యాప్తి నిలకడగానే ఉన్నట్లు ఆయన తెలిపారు. దోమల వల్ల వైరస్ వ్యాప్తి చెందుతుందా అన్న ప్రశ్నలను ఆయన కొట్టిపారేశారు. నూరు శాతం సామాజిక దూరాన్ని పాటిస్తే, కరోనా వైరస్ కట్టిన చక్రాన్ని బ్రేక్ చేయవచ్చు అని ఆయన చెప్పారు. 17 రాష్ట్రాలు కోవిడ్ పేషెంట్ల కోసం ప్రత్యేక హాస్పిటళ్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

సినీ కార్మికుల ఆకలి తీరుస్తున్న తారలు

ఇంటిని ఆస్పత్రిగా మారుస్తానన్న కమలహాసన్

చెన్నై,మార్చి27(ఆర్ఎన్ఎ): సినీ కార్మికుల కష్టాలు తీర్చేందుకు తారలు, దర్శక నిర్మాతలు ముందు కొస్తున్నారు. కరోనా నేపథ్యంలో దినికరణలు నిలిచిపోవడంతో సమస్యలు ఎదుర్కొంటున్న చిత్ర పరిశ్రమలోని కార్మికుల ఆకలి తీర్చేందుకు కమల్ హాసన్ రూ.10 లక్షలు, ధనుష్ రూ.15 లక్షలు, శంకర్ రూ.10 లక్షలు విరాళం ప్రకటించారు. అంతేకాదు తన ఇంటిని కరోనా చికిత్స కోసం ఆసుపత్రిగా మార్చాలనుకుంటున్నానని కమల్ పేర్కొన్నారు. ఈ విషయమై ఆయన ట్వీట్ చేశారు. ఈ క్లిష్ట పరిస్థితుల్లో చేదలకు సేవలందించాలనుకుంటున్నా. అందువల్ల నా పార్టీ 'మక్కల్ మయ్యం'లోని వైద్యులతో కలసి, నా ఇంటిని ఆసుపత్రిగా మార్చాలని భావిస్తున్నా. ప్రభుత్వం అనుమతిస్తే అలా చేసేందుకు సిద్ధంగా ఉన్నపని కమల్‌హాసన్ చెప్పారు. తమ కుటుంబ సభ్యులకు కనీసం భోజనం పెట్టలేకపోతున్నామంటూ ఫిల్మీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆఫ్ సౌత్ ఇండియా (ఫెఫ్సి) అధ్యక్షుడు అర్మీ సెల్వముడికి ఓ కార్మికుడు ఫోన్ చేసి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో సభ్యులని ఆదుకోవాలని సెల్వముడి సినీ ప్రముఖులని కోరారు.

ఇప్పటికే సూర్య, కార్తి, శివకుమార్ కలిసి రూ.10 లక్షలు విరాళం ఇచ్చారు. రజనీకాంత్ రూ.50 లక్షలు, విజయ్ సేతుపతి రూ.10 లక్షలు, శివకార్తికేయన్ రూ.10 లక్షలు అర్థిక సాయం చేశారు. దర్శకుడు హరి 100 బస్సుల బియ్యం అందజేశారు. నిర్మాత దిల్లీబాబు 20 బస్సుల బియ్యం వితరణగా ఇచ్చారు. తమిళ సినిమా జర్నలిస్టు జైలీన్ ఆసోసియేషన్ తరఫున 100 కిలోల బియ్యం అందజేశారు. నటుడు మనీక్‌కాంత్ 40 కిలోల పప్పు దినుసులు ఇచ్చగా పలువురు నటీనటులు ఇతర రూపాల్లో సాయం అందజేశారు.

నటి రోజా బియ్యం అందజేత

సీనియర్ నటి, నగరి నియోజకవర్గం ఎమ్మెల్యే నటి రోజా ఫెఫ్సి కి 100 బియ్యం బస్తాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె ఓ వీడియోను విడుదల చేశారు. ఫెఫ్సి తాను చేసిన ఈ సహాయం గొప్ప విషయం కాదని, అందరూ బయటకు రాకుండా సంతోషంగా ఇంట్లోనే ఉండాలని కోరారు. అదే సమాజానికి మేము చేసే పెద్ద మేలని పేర్కొన్నారు. కరోనా వ్యాప్తి చెందుతున్నప్పటికీ ప్రజలు విచ్చలవిడిగా తిరుగుతున్నారని నటి వరలక్ష్మి శరత్‌కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు వీడియోను విడుదల చేశారు. 'ఓ గ్రూపు తమకు కరోనా వైరస్ సోకదులే అన్న ధైర్యంతో బయట విచ్చలవిడిగా తిరుగుతోంది. వారితోనే ప్రధానంగా ఈ వీడియో ద్వారా మాట్లాడదలచుకున్నా. ఈ వ్యాధి ఎవరికైనా వ్యాపిస్తుంది. సుమారు 27 శాతం మంది మాత్రమే ఇళ్లలో ఉంటున్నారని గణాంకాలు చెబుతున్నాయి. మిగిలినవారు బయట తిరుగుతున్నారు. దీనివల్ల వారితో పాటు మేము కూడా ఇబ్బందులకు గురికావాల్సి వస్తోంది. ఇలా ఒక్కరికీ ప్రమేయం. ముఖ్యంగా పరుసు మీదపడిన ఇరుగుపొరుగు వారికి వ్యాధి సోకే అవకాశముంది. దీనివల్ల వరుస ఆ వృద్ధులకు సహకరించండి. ఇక ఇంటి ఆ+–దరి తీసుకునేవారికి నా వేడుకోలు ఇది. ప్రస్తుతం ఎవరికీ జీతాల్లేవు. అందువల్ల పెద్ద మనసు చేసుకుని ఒక నెల ఆ+–దరె అడగకండి. మనది ఇటలీ మారిగిలా చిన్న దేశం కాదు.

సత్ఫలితాలు ఇస్తునన కేంద్ర చర్యలు

అంతర్జాతీయంగా భారత్‌కు ప్రశంసలు

మరిత కఠినంగా అమలు చేస్తే అదుపులోకి వచ్చే ఛాన్స్

న్యూఢిల్లీ,మార్చి27(ఆర్ఎన్ఎ): కరోనా వ్యాప్తి చెందిన తీరు, గణాంక వివరాల ఆధారంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకుంది. ప్రధాని మోదీ కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడంతో పాటు, లాక్‌డౌన్ ప్రకటించడంతో కేసుల సంఖ్య పెరగడం లేదు. అంటే ఇతర దేశాలతో పోలిస్తే దాని తీవ్రత చాలా తక్కువగా ఉంది. భారత్ తీసుకుంటున్న చర్యలను ప్రపంచ ఆరోగ్య సంస్థతో పాటు, ప్రెస్ కూడా అభినందిస్తోంది. ఒడిసా, తెలంగాణల్లో కట్టుదిట్టమైన చర్యలే తీసుకుంటున్నారు. ఇంతకాలం మన దేశంలో ప్రభుత్వాలు ప్రజారోగ్య సేవలను పూర్తిగా నిర్లక్ష్యం చేశాయి. 38 వేల మందికి ఒక డాక్టర్, 64,800 మంద

పాలసేకరణ,సరఫరాలో ఇబ్బందులు రాకుండా చర్యలు

కరోనా అంక్షల నేపథ్యంలో అధికారులతో తలసాని సమీక్ష

రైతు బజార్లలో పారిశుద్ధ్యం పాటించాలని మంత్రి ఆదేశం

హైదరాబాద్,మార్చి27(ఆర్ఎన్ఎ): రాష్ట్రంలో పాలసేకరణ, సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని పశుసంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. గురువారం పాలసేకరణ, సరఫరా పై అధికారులతో మంత్రి తలసాని సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యావసర వస్తువులైన పాలు, పాల పదార్థాల పంపిణీకి ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ముందు జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలిపారు. నిరంతరాయంగా పాల సరఫరా జరిగేలా ప్రత్యేక పర్యవేక్షణ కొనసాగేలాచూస్తున్నారు. పాలసేకరణకు గ్రామాలకు వె ళ్లే వాహనాలను పలు గ్రామాల్లోని ప్రజలు అనుమతించకుండా లేదని, పాల సేకరణకు సహకరించేలా స్థానిక ప్రజా ప్రతినిధులు ,పాల సంఘాల అధ్యక్షులు చొరవ తీసుకోవాలని సూచించారు. పాల సరఫరా చేసే వాహనాలకు ఎక్కడా ఎలాంటి సమస్యలు తలత్తకుండా ఆయా శాఖల అధికారులను ఆదేశించినని సీఎంకు సూచించామన్నారు. ప్రపంచ దేశాలను వణికిస్తున్న కరోనా వైరస్ మహమ్మారిని తరిమికొట్టడానికి లాక్‌డౌన్ అమలు జరుగుతోందన్నారు. పశుసంపద ఆరోగ్యపరిరక్షణకు అన్ని రకాల చర్యలు చేపడతామన్నారు. పశువులదాణా, కోడిగుడ్లు, చేపలు రవాణా వాహనాలకు అవసరమైన అనుమతులు ఇవ్వాలని అధికారులను ఆదేశించామని తెలిపారు. ప్రతి ఒక్కరూ సరైన జాగ్రత్తలు పాటిస్తే కరోనా మహమ్మారిని తరిమి కొట్టవచ్చని శ్రీనివాస్‌యాదవ్ పిలుపునిచ్చారు. గురువారం ఎర్రగడ్డ రైతుబజార్‌లు జంబోహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్‌తో కలిసి సందర్శించారు. ఈసందర్భంగా కరోనా వైరస్ వ్యాప్తి చెందకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రజలకు వివరించారు. కరోనావైరస్ నివారణకు ప్రభుత్వం ఆనేక కర్యలు తీసుకుంటుందని, ప్రజలు కూడా సహకరించాలని కోరారు. రైతు బజార్‌లో కూరగాయలను ఏ ధరలకు విక్రయిస్తున్నారో అదిగి తెలుసుకున్నారు. కరోనా వైరస్ వ్యాప్తి చెందకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని వ్యాపారులకు సూచించారు. గత రెండు రోజులతో పోలిస్తే కూరగాయల ధరలు తగ్గుముఖం పట్టాయన్నారు. ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవడం వల్లనే ఇబ్బందులు రాకుండా కొనుగోలు చేయగలిగామని పేర్కొన్నారు. మార్కెట్‌లో పారిశుద్ధ్యం పనులు సక్రమంగా నిర్వహించాక పోవడం పట్ల మంత్రి మార్కెటింగ్‌శాఖ అధికారుల పై ఆగ్రహం వ్యక్తం చేశారు. కరోనా సోకడానికి ముఖ్యంగా పారిశుద్ధ్యం నిర్వహణ లోపం కూడా ఒకటని, దీన్ని వెంటనే తగు చర్యలు తీసుకోవాలని, అవసరమైతే జెటోర్పోరింగ్ పై సిబ్బందిని నియమించుకోవాలని ఆదేశించారు. ఒక్కో వ్యాపారికి మధ్యన దూరం పాటించాలన్నారు. కూరగాయల ధరలు తెలిపే బోర్డులు ఏర్పాటు చేయాలని చెప్పారు. అనంతరం యూసుఫ్‌గూడలోని రత్నదీప్ సూపర్ మార్కెట్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా సూపర్‌మార్కెట్‌లో విక్రయిస్తున్న కూరగాయలు,నిత్యావసర వస్తువుల ధరలను అదిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ద్వారా నిర్వహిస్తున్న కూరగాయల మార్కెట్ ధరలకు, సూపర్ మార్కెట్‌లో కూరగాయల ధరలు అధికంగా ఉండడం పట్ల సూపర్ మార్కెట్ సిబ్బందిని మంత్రి మందలించారు. ఇలాంటి విపత్తర పరిస్థితుల్లో యాజమాన్యాలు లాభాపేక్ష మరిచి సామాజిక దృక్పథంతో వ్యవహరించి ప్రజలకు సాధారణ ధరలకే కూరగాయలను విక్రయించాలని ఆదేశించారు. శ్రీనివేతన్ కాలనీలో స్థానిక ఎమ్మెల్యే గోపీనాథ్ ,కార్పొరేటర్ మన్నె కవితతో కలిసి పర్యటించి కాలనీ ప్రజల సమస్యలు అదిగి తెలుసుకోవడంతో పాటు కరోనా వైరస్ నివారణకు పలు సూచనలతో కాలనీ ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. అనంతరం జంబోహిల్స్ చెకిపోస్టులో వాహన దారులతో మాట్లాడారు. అవసరమైతేనే ఇండ్లలో నుంచి బయటకు రావాలని సూచించారు. కరోనా వైరస్ వ్యాప్తిని అరికట్టేందుకే ప్రభుత్వం లాక్‌డౌన్‌ప్రకటించిందన్నారు.

కరోనా విరాళాల వెల్లువ

భారీగా మద్దతు ఇచ్చిన ప్రముఖులు

మేఘా కృష్ణారెడ్డి 5కోట్ల విరాళం

హైదరాబాద్,మార్చి27(ఆర్ఎన్ఎ): కరోనా వైరస్ వ్యాప్తిని నిరోధించడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను పలువురు ప్రముఖులు అభినందించారు. ప్రభుత్వ ప్రయత్నాలకు తమ వంతు సాయంగా పెద్ద ఎత్తున విరాళాలు ప్రకటించారు. శాంతా బయోటెక్నిక్స్ అధినేత, పద్మభూషన్ ఇళ వరప్రసాద్ రెడ్డి ప్రగతి భవన్‌లో గురువారం ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావును కలుసుకుని ప్రభుత్వం చేస్తున్న కృషిని అభినందించారు. ముఖ్యమంత్రి సహాయ నిధికి వ్యక్తిగత సహాయంగా ఒక కోటి 116 రూపాయల చెక్కును ముఖ్యమంత్రికి వరప్రసాదర్ రెడ్డి అందించారు. ఇనవీఆర్ కన్‌స్ట్రక్షన్ అధినేత కామిడి నర్సింహారెడ్డి కూడా ముఖ్యమంత్రిని కలిసి తమ కంపెనీ తరుఫున కోటి రూపాయల చెక్కును సిఎంఆర్ఎఫ్ కు అందించారు. లారస్ ల్యాబ్స్ సీఇఒ డాక్టర్ సత్యనారాయణ, ఇ.డి. చంద్రకాంత్ చేరెడ్డి ముఖ్యమంత్రిని కలిసి తమ ల్యాబ్ తరుఫున ఒక లక్ష ప్రైజ్‌క్కి క్లోరోక్విన్ టా+-లబెట్టిన ఉచితంగా అందిస్తామని ప్రకటించారు. సిఎంఆర్ఎఫ్ కు రూ.50 లక్షల చెక్కును సిఎంకు అందించారు. కరోనా వ్యాప్తి జరుగకుండా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు మద్దతు పలకడంతో పాటు, భారీగా విరాళాలు ఇచ్చిన దాతలకు ముఖ్యమంత్రి కెసిఆర్ ధన్యవాదాలు తెలిపారు. దాతలు అందించిన ఆర్థిక సహాయం ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలకు ఉపయోగపడడంతో పాటు, వారు చూపించిన స్ఫూర్తి అధికార యంత్రాంగానికి మరింత ఉత్సాహం ఇస్తుందని సిఎం అన్నారు.

మేఘా విరాళం 5కోట్లు

తెలంగాణ రాష్ట్ర సీఎం రిలీఫ్ ఫండ్‌కు మేఘా ఇంజినీరింగ్ అండ్ కన్‌స్ట్రక్షన్ లిమిటెడ్ 5 కోట్ల విరాళాన్ని ప్రకటించింది. ఈ మేరకు ఆ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ పి.వి.కృష్ణారెడ్డి ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావుకు లేఖ రాశారు. ఆపిరాంచన పరిణామంతో కోవిడ్-19 రూపంలో రాష్ట్రం ఇబ్బందులు ఎదుర్కొంటుందన్నారు. కరోనా వైరస్ ప్రపంచవ్యాప్తంగా ఇప్పటికే 195 దేశాల్లో విస్తరించిందని.. బదు లక్షల మంది కరోనా భారిన పడినట్లు తెలిపారు. ఈ అత్యాలాంలో ప్రజలు మీపై, మీ పాలనాదక్షతపై నమ్మకం పెట్టుకున్నారనిగా. వైరస్ వ్యాప్తి నిరోధానికి, రాష్ట్రాన్ని , రాష్ట్ర ప్రజలను రక్షించుకునేందుకు మీరు ఎన్నో సహసోపేతమైన చర్యలకు పూనుకున్నారు. కేంద్రంకంటే ముందుగానే చర్యలు చేపడుతూ రాష్ట్ర సరిహద్దులను బంద్ చేశారన్నారు. ప్రభుత్వ చర్యలను తాము ప్రశంసిస్తున్నట్లుగా తెలిపారు. ఈ కష్టకాలంలో ప్రభుత్వానికి తమ మద్దతును తెలియజేస్తున్నట్లు తెలిపారు. మొదటి చర్యగా రూ. 5 కోట్లను సీఎం రిలీఫ్ ఫండ్‌కు అందజేస్తున్నట్లు చెప్పారు. అదేవిధంగా పోలీస్ విభాగంతో, ఆస్పత్రులతో టచ్‌లో ఉంటున్నామన్నారు. సామాన్య ప్రజలకు ఆహారం, నీళ్లు సరఫరా చేసేందుకు తమ వంతు చేయూత సందిస్తున్నట్లు వెల్లడించారు. మా ఈ సహాయాన్ని స్వీకరించాల్సిందిగా శ్రీ కృష్ణారెడ్డి సీఎం కేసీఆర్‌ను కోరారు.

బెయిల్‌పై వచ్చిన వ్యక్తి దారుణ హత్య

నల్లగొండ,మార్చి27(ఆర్ఎన్ఎ): నల్లగొండ జిల్లా కేంద్రం నార్కట్‌పల్లి-అద్దంకి బైపాస్ రహదారి సమీపంలో ఓ వ్యక్తి దారుణ హత్యకు గురయ్యాడు. మృతుడిని పానగల్ నివాసి మారం వెంకటేరెడ్డిగా గుర్తించారు. వెంకటేరెడ్డి ఓ హత్యాయత్నం కేసులో అరెస్ట్ అయి ఇటీవలే బెయిల్‌పై బయటకు వచ్చాడు. ఆయో నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. హత్య ఎవరు చేసింది, హత్యకు గుర నాకారణం తెలియాల్సి ఉంది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. వివరాలు సేకరించి దర్యాప్తు చేపట్టారు.

ఉరేసుకుని ప్రేమజంట ఆత్మహత్య

ఆసిఫాబాద్,మార్చి27(ఆర్ఎన్ఎ): ఆసిఫాబాద్ జిల్లాలోని జాగజీనగర్ మండలం అంబుతూహూర్ గ్రామ సమీపంలో విషాద సంఘటన చోటుచేసుకుంది. అటవీ ప్రాంతంలో చెట్టుకు ఉరి వేసుకుని ప్రేమజంట ఆత్మహత్య చేసుకుంది. మృతులను సంతోష్, శైలజగా పోలీసులు గుర్తించారు. కాగా సంతోష్‌కు ఇప్పటికే పెళ్లయినట్లుగా సమాచారం. ఆత్మహత్యకు గల కారణంగా తెలియాల్సి ఉంది. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. అయితే ఓ యువతిని ప్రేమించంతో ఆమెను పెళ్లి చేసుకోలేక ఇలాంటి దురాగతానికి పాల్పడినట్లు తెలుస్తోంది.

ముంబైలో అన్నదమ్ముల గొడవ

తమ్ముడిని పొడిచి చంపిన అన్న

ముంబయి,మార్చి27(ఆర్ఎన్ఎ): కరోనా నియంత్రణ చర్యల్లో భాగంగా దేశ వ్యాప్తంగా లాక్‌డౌన్ అమలవుతున్న సమయంలో బయటకు ఎందుకెళ్లావు? అని సోదరుడిని ప్రశ్నించినందుకు, మాటామాట పెరిగి ప్రాణం తీసే దాకా వచ్చింది. ముంబయి కందివాలి ఏరియాకు చెందిన రాజేశ్, దుర్గేశ్ అన్నదమ్ములు. గురువారం దుర్గేశ్.. కిరణా సరుకులు తెచ్చేందుకు బయటకు వెళ్లాడు. ఇంటికి తిరిగి వచ్చిన తమ్ముడిని అన్న రాజేశ్ బయటకి నిలోర్చిస్తావ్. ఇలాంటి పరిస్థితుల్లో బయటకు వెళ్లడం? అవసరమా అని ప్రశ్నించాడు. దీంతో అన్నదమ్ముల మధ్య మాటామాట పెరిగింది. దుర్గేశ్ తన వదినను చెంపపై కొట్టాడు. కోపంతో ఊగిపోయిన రాజేశ్.. కిచెన్ కత్తితో దుర్గేశ్‌ను పొడిచాడు. తీవ్ర రక్తస్రావమైన దుర్గేశ్‌ను ఆస్పత్రికి తీసుకెళ్లగా.. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

తెలంగాణలో మరింత కఠినంగా లాక్‌డౌన్

పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్న ప్రభుత్వం

ప్రజల్లో సీరియస్‌నెస్ తీసుకుని వచ్చేలా చర్యలు

ఆదేశాలు సిద్ధం చేస్తున్న సిఎం కెసిఆర్

హైదరాబాద్,మార్చి27(ఆర్ఎన్ఎ): తెలంగాణలో కరోనా వైరస్ కేసులు నమోదు అవుతున్న నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం మరిన్ని సంచలన నిర్ణయాలు తీసుకునే విధంగా అడుగులు వేస్తుంది. కరోనా వైరస్‌ని కట్టడి చేయడానికి గాను ఇప్పటికే కెసిఆర్ సర్కార్ అన్ని విధాలుగా చర్యలు తీసుకుంది. ఇది పక్కన పెడితే తెలంగాణా ప్రభుత్వం మరిన్ని కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశాలు కనుపడుతున్నాయి. కరోనా కట్టడికి ప్రభుత్వం పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నా ప్రజలు పట్టించుకోకపోవడం, లాక్‌డౌన్ విధించినా ప్రజలు రోడ్ల మీదకు రావడంతో కెసిఆర్ ఆగ్రహం ఉన్నారు. తెలంగాణలో కరోనా వైరస్ కేసులు అనేవి ఇప్పుడు దాదాపు 50కి దగ్గరలో ఉన్నాయి. ఈ కేసులు అన్నీ కూడా దాదాపు విదేశాల నుంచి వచ్చినవే కావడం గమనార్హం. అయితే పది కేసులు మాత్రం లోకల్ వాళ్లకు వచ్చినట్లు ప్రభుత్వం చెప్పింది. కరోనా వైరస్‌ని కట్టడి చేయడానికి గాంధీ ఆస్పత్రిని పూర్తి స్థాయిలో కరోనా ఆస్పత్రిగా మార్చారు. త్వరలోనే మరిన్ని ఆస్పత్రులను పూర్తి స్థాయిలో కరోనా ఆస్పత్రులుగా మార్చ నున్నారు. ప్రస్తుతం తెలంగాణలో కరోనా వైరస్ రెండో దశలో ఉంది. ప్రస్తుత పరిస్థితుల్లో సాధారణం 7 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు కర్ఫ్యూను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్నారు. దీనిని మార్చి 31 వరకు మాత్రమే అమలు చేస్తామని చెప్పారు. ఇప్పుడు దాన్ని మరింత కాలం పొడిగించే అవకాశాలు ఉన్నాయని అంటున్నారు. ఇప్పుడు కరోనా కేసులు మరిన్ని పెరుగుతున్నందున రాత్రి పూట కర్ఫ్యూను ఏప్రిల్ 14 వరకు కొనసాగించాలని సీఎం కెసిఆర్ భావిస్తున్నారు. లాక్ డౌన్, కర్ఫ్యూ అమలు విషయాలపై ఆరోగ్య మంత్రి ఈటల రాజేందర్, సీఎస్ సోమేశ్ కుమార్, డీజీపీ మహేందర్ రెడ్డి తదితరులతో భేటీ అయిన కెసిఆర్ ఈ నిర్ణయం తీసుకున్నారని దీన్ని త్వరలోనే కెసిఆర్ అధికారిక ప్రకటన చేసే అవకాశాలు ఉన్నాయని అంటున్నారు.

మరోవైపు కేసుల సంఖ్య పెరగడంతో గాంధీ ఆస్పత్రిని పూర్తిగా కరోనా బాధితుల చికిత్స కోసమే వినియోగించేలా తయారు చేయాలని వైద్యారోగ్యశాఖ మంత్రి ఈటల రాజేందర్ సూచించారు. రాష్ట్రంలో రెండోదశలో ఉన్నందున మరింత విస్తరించే పరిస్థితి రాకుండా వైద్యవిభాగాలు అప్రమత్తం కావాలని, అందరికీ సెలవులు రద్దుచేయాలని ఆదేశించారు. కరోనా వైరస్ వ్యాప్తి తీవ్రత పెరిగితే అవసరమయ్యే దవాఖానలు, సిబ్బంది, వైద్య పరికరాలను అందుబాటులో ఉంచడంపై చర్చించారు. ఈ సందర్భంగా ఈటల మాట్లాడుతూ.. ఇప్పటికే గాంధీలో చేయాల్సిన ఆపరేషన్లను ఉస్మానియా దవాఖానలో నిర్వహిస్తున్నారని చెప్పారు. ఈ నెలాఖరు వరకు మిగతా అన్ని విభాగాలను కూడా తరలించి, గాంధీ దవాఖానను కరోనా వైద్యసేవలకు పూర్తి స్థాయిలో వినియోగించేలా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. కింగ్ కోఠి దవాఖానను కూడా సిద్ధంగా ఉంచాలన్నారు. అవసరమైతే ప్రైవేటు వైద్య కళాశాలలు, దవాఖానల సేవలను వినియోగించుకొనేందుకు ప్రత్యేక కమిటీ పనిచేస్తుందని చెప్పారు. రోగుల సంఖ్య పెరిగితే అవసర మయ్యే వర్గాలలో ప్రొటెక్టివ్ కిట్లను, మాస్కులు, ముఖ్యమైన వస్తువులను సాధ్యమైనన్ని ఎక్కువ కొని పెట్టుకోవాలని సూచించారు. ఐఎంసీ అధికారి నేతృత్వ లో పనిచేస్తున్న కమిటీ ద్వారా తక్కువ ధరకు నాణ్యమైన పరికరాలు కొనాలని, ఐసీ యూ పరికరాలు, వెంటిలేటర్లు సమకూర్చుకోవాలని ఆదేశించారు. కరోనా మూడో దశలోకి వెళ్లకుండా అన్ని జాగ్రత్తలు తీసు కొంటున్నామన్నారు. అయినా ముందు జాగ్రత్తగా అన్నీ సిద్ధం చేసుకొంటున్నామని చెప్పడినారు. ప్రజలు కూడా లాక్‌డౌన్ పాటించాలని కోరారు. ఇదిలావుంటే కరోనా కట్టడికి తెలంగాణ ప్రభుత్వం సమర్థంగా పనిచేస్తున్నదని కేంద్ర వైద్యారోగ్యశాఖ మంత్రి కిఠాబిచ్చారని మంత్రి ఈటల తెలిపారు. రాష్ట్రంలో కరోనా రెండోదశలో ఉన్నందున వ్యాప్తి నివారణకు ప్రాథమిక ఆరోగ్య కేం ద్రాల్లో పనిచేసేవారు, ఆశ వర్కర్లు ఎక్కువ మంది అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. విదేశాలనుంచి వచ్చిన ప్రతి ఒక్కరి సమాచారాన్ని సిద్ధంచేసుకోవాలని ఆదేశించారు.

నిర్మల్‌లో కూరగాయల మార్కెట్‌ను సందర్శించిన మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి

సామాజిక దూరంతోనే కరోనాకు అడ్డుకట్ట

అదేపనిగా వీధుల్లోకి వచ్చి ముప్పు తెచ్చుకోవద్దు

కూరగాయల మార్కెట్‌ను సందర్శించిన మంత్రి ఇంద్ర

నిర్మల్,మార్చి27(ఆర్ఎన్ఎ): కరోనా మహమ్మారి కట్టడికి కలిసికట్టుగా పోరాడాలని రాష్ట్ర ఆటవీ, పర్యావరణశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రజలు ఎంతగా సామాజిక దూరం పాటిస్తే అంత మంచిదని అన్నారు. అదేపనిగా వీధుల్లోకి వచ్చి ముప్పు తెచ్చుకోవద్దన్నారు. శుక్రవారం ఉదయం నిర్మల్ పట్టణంలోని ఎన్టీయార్ స్టేడియంలో మంత్రి రైతు బజార్, ఏరియా ఆసుపత్రులోని బసోలేషన్ వార్డును సందర్శించారు. ఈ సందర్భంగా కూరగాయల విక్రయిస్తున్న రైతులతో మాట్లాడారు. కూరగాయల ధరలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఒక్కరూ కూరగాయలు, అకు కూరలు సోపులే డిస్ట్రిన్ పాటించి, మున్సిపల్ వారు గీసిన గీతలో వుండి కొనుగోలు చేయాలన్నారు. ప్రతి ఒక్కరూ మాస్కులు ధరించాలని సూచించారు. శానిటైజర్లను, మాస్కులను మార్కెట్ లో అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. అనంతరం కిరాణ షాపులను పరిశీలించారు. అక్కడి నుంచి ఏరియా ఆసుపత్రికి వెళ్లి బసోలేషన్ వార్డును పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాలను ప్రజలందరూ పాటించి, ప్రభుత్వం నిర్ణయించిన సమయంలోనే ప్రజలు బయటకు వచ్చి వారికి కావాలసిన వస్తువులను కొనుగోలు చేసుకోవాలన్నారు. ప్రజల రక్షే దృష్టిలో పెట్టుకొని స్థానిక ఎన్టీయార్ క్రీడా ప్రాంగణంలో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. కరోనా వైరస్ వ్యాప్తి చెందకుండా ప్రజలంతా సామాజిక దూరం పాటించి లాక్ డౌన్ లో పాల్గొనాలని, కర్ఫ్యూ సమయంలో ఇళ్ల నుంచి బయటికి రావొద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముషారఫ్ అలీ, మున్సిపల్ చైర్మన్ గంగాధర్ ఈశ్వర్, నిర్మల్ మార్కెట్ కమిటీ చైర్మన్ ధర్మాజీ రాజేందర్, రాంకిషన్ రెడ్డి, లక్ష్మీ జగన్నోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

లాక్‌డౌన్‌ని కచ్చితంగా పాటిద్దాం అన్న బన్నీ

తెలుగు,రాష్ట్రాలతో పాటు కేరళకూ విరాళం

మొత్తంగా కోటిన్నర విరాళం ప్రకటించిన స్టార్

హైదరాబాద్,మార్చి27(ఆర్ఎన్ఎ): ప్రపంచ దేశాలన్నిటినీ గడగడలాడిస్తున్న మహమ్మారి కరోనాపై యుద్ధానికి యావత్ భారతదేశం నడుం బిగించింది. దేశ ప్రధాని మోడీ ప్రకటన మేరకు 21 రోజులు పాటు ప్రజలంతా ఇళ్లకే పరిమితమవ్వడానికి సిద్ధమైయ్యారు. ఈ నేపథ్యంలో ఎటువంటి పనులులేక ఇల్లు గడిచే పరిస్థితి లేక పేద దిగువ మధ్యతరగతి కుటుంబాల వారు తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నారు. అయితే వారిని ఆదుకోవడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పలు పాకేజీలను ప్రకటించడం జరిగింది. అలానే ఎందరో పోలీస్ అధికారులు, డాక్టర్లు, అధికారులు, శానిటేషన్ వర్కర్లు ఇలా ఎందరో ధైర్యంగా మన గురించి పని చేస్తున్నారు. ఇక ఇలాంటి విపత్తులు వచ్చిన ప్రతిసారీ సాయానికి చిత్రపరిక్షమ ఎప్పుడూ ముందుంటుంది. ఈ పంథాలోనే తాజాగా కరోనా పై పోరాటానికి సంబంధించిన కార్యక్రమాలకు తన వంతు బాధ్యతగా స్టైలిష్ స్టార్ అల్లు అర్జున్ రూ. 1.25 కోట్లు విరాళం అందిస్తున్నట్లుగా ప్రకటించారు. ఈ మొత్తంలో రూ. 50 లక్షలు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్‌కు రూ. 50 లక్షలు తెలంగాణ ముఖ్యమంత్రి సహాయ నిధికి అందిస్తున్నట్లుగా అల్లు అర్జున్ తెలిపారు. ఇక మరో రూ. 25 లక్షలు కేరళ ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్‌కు అందిస్తున్నారు. గతంలో కూడా ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో ఆర్థిక సహాయం అందించారు అల్లు అర్జున్. కేరళ వరదల్లో చిక్కుకున్నప్పుడు రూ. 25 లక్షలు, చెన్నై వరదలు వచ్చినప్పుడు రూ. 25 లక్షలు విరాళాలు అల్లు అర్జున్ అందించిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా అల్లు అర్జున్ మాట్లాడుతూ దేశ ప్రధాని మోడీ, రాష్ట్రాల ముఖ్యమంత్రుల అదేశాలు చేసిన 21 రోజుల లాక్‌డౌన్‌ని మనందరం కచ్చితంగా పాటిద్దామన్నారు. మనకోసం ఎలాంటి ప్రమాదాన్ని లెక్క చేయకుండా విధులు నిర్వర్తిస్తున్న పోలీస్ అధికారులకి, డాక్టర్లకి, అలానే కరోనా నివారణకు కృషి చేస్తున్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. వివిధ రాష్ట్రాల్లో ఉన్న నా అభిమానులతో పాటు ప్రజలంతా ఇండ్లకే పరిమితమై కరోనా నివారణకు ప్రభుత్వానికి తమవంతు సహకారం అందించాల్సిందిగా కోరారు.

సూపర్ మార్కెట్లో

దర్శనమిచ్చిన బన్నీ

కరోనా వైరస్ నేపథ్యంలో చిన్నా పెద్ద, పేద, ధనిక అనే తేడా లేకుండా అందరూ ఇళ్లకే పరిమితమయ్యారు. దీంతో ఎవరి పని వారే చేసుకుంటున్నారు. ఈ క్రమంలోనే టాలీవుడ్ హీరో అల్లు అర్జున్ సామాన్యుడిలా మారాడు. ఇంటి నిత్యావసర వస్తువుల కోసం హైదరాబాద్ జుబ్లీహిల్స్‌లోని ఓ సూపర్‌మార్కెట్‌లో దర్శనమిచ్చాడు. చేతులకు గ్లౌస్, ముఖానికి మాస్క్ వేసుకుని సరుకులు కొనుగోలు చేశాడు. మాస్క్ వేసుకుని టీషర్ట్, పాన్టీతో ఉన్న బన్నీని కొందరు గుర్తుపట్టి ఫోటోలు తీశారు. ప్రస్తుతం ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

క్రెడిట్ కార్డు రుణాలు టర్మ్ లోన్ కిందకు రావు

వాటి చెల్లింపులు యధావిధిగా చేయాల్సిందే

ఆర్‌బిఐ స్పష్టీకరణ

ముంబై,మార్చి27(ఆర్ఎన్ఎ): కరోనా వైరస్ నియంత్రణలో భాగంగా కేంద్ర ప్రభుత్వం 1.7లక్షల కోట్ల రూపాయల రిలీఫ్ ప్యాకేజీ ప్రకటించిన మరుసటి రోజే శుక్రవారం ఆర్‌బిఐ బ్యాంకు ఆర్‌బిఐ కీలక నిర్ణయాలను ప్రకటించింది. కీలక వడ్డీ రేట్లపై ముందస్తు కోతను విధించంతోపాటు లాక్‌డౌన్ కమ్లాల నుంచి బయటపడేందుకు రుణాలపై భారీ ఊరటనిచ్చింది. అన్ని రకాల రుణాలపై మూడు నెలల పాటు మారటోరియం విధించింది. దీని ప్రకారం గృహ, ఇతర రుణాలను తీసుకున్న వినియోగదారులకు ఈఎంఐ చెల్లింపుల నుంచి మూడు నెలల మినహాయింపునిస్తుంది. అంతేకాదు సదరు ఖాతాలను ఎన్‌పీఏలుగా పరిగణించరాదని కూడా ఆర్బీ బ్యాంకులకు, ఇతర ఫైనాన్స్ సంస్థలకు ఆదేశాలిచ్చింది.

సాధారణంగా రుణగ్రహీతలు 90 రోజులకు పైగా చెల్లింపులను చేయకపోతే బ్యాంక్ ఆ ఖాతాను ఎన్‌పీఏగా పరిగణిస్తారు.

అయితే తాజా ఆర్‌బీఐ నిర్ణయం వెలువడిన తరువాత పలువురు వినియోగదారుల్లో క్రెడిట్ కార్డు రుణాల పరిస్థితి పై అనేక సందేహాలు వెల్లువెత్తాయి. దీనిపై ఆర్‌బీఐ వివరణ ఇచ్చింది. క్రెడిట్ కార్డు రుణాలు, లేదా బకాయిలకు మూడు నెలల మారటోరియం వర్తించదని స్పష్టం చేసింది. ఆయా చెల్లింపులను నిలుపనల ప్రకారం వినియోగదారులు తప్పకుండా చెల్లించాలని తెలిపింది. గృహ రుణాలు, వ్యక్తిగత రుణాలు, విద్యా రుణాలు లాంటివి మాత్రమే టర్మ్ లోన్స్ పరిధిలోకి వస్తాయని చెప్పింది.

దీంతో ఈ కష్టకాలంలో ఊరట లభిస్తుందని ఆశించిన క్రెడిట్ కార్డు వినియోగదారులు ఉసూరుమన్నారు. మరోవైపు ఆర్బీఐ తాజా నిర్ణయంపై కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రశంసలు కురిపించారు. ఈ మేరకు ఆమె ట్విటర్ ద్వారా తన అభిప్రాయాన్ని షేర్ చేశారు. ఆర్‌బీఐ కల్పించిన వెసులుబాట్లపై అటు మార్కెట్ వర్గాలు, ఇటు విశ్లేషకులు కూడా సంతోషాన్ని ప్రకటించారు.

సిఎం కెసిఆర్ పిలుపుతో రంగంలోకి ప్రజాప్రతినిధులు

గ్రామాల్లో ప్రజలను చైతన్యం చేస్తున్న నేతలు

సరిహద్దులు మూసి సఖ్యత చాటుతున్న ప్రజలు

ఆదిలాబాద్,మార్చి27(ఆర్ఎన్ఎ): కరోనా మహమ్మారి నుంచి రక్షించుకునేందుకు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పోలీసులు గట్టిగానే కష్టపడుతున్నారు. లాక్‌డౌన్‌ను పకడ్చుందీగా పాటిస్తున్నాయి. ప్రజలంతా తమకు తాము స్వీయ నిర్భంధంలో ఉన్నాయి. మహారాష్ట్ర సరిహద్దులో ఉందుంతో కరోనా నివారణకు జిల్లావాసులు చైతన్యంతో ముందుకొస్తున్నారు. బయటనుంచి వచ్చే వ్యక్తులతో వ్యాధి ప్రబలే అవకాశం ఉందటంతో కొత్త వ్యక్తులు, బయటిత వ్యక్తులు గ్రామాల్లోకి రావొద్దంటూ దారులు మూసి వేస్తున్నారు. నిర్భంగ గస్తీ కాస్తూ ప్రలేసు కాపాడుకుంటున్నారు. ఇదీలా సీఎం కేసీఆర్ కరోనా వైరస్ నివారణకు పోలీసులతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు గ్రామ పంచాయతీలు, స్టాండింగ్ కమిటీ సభ్యులు పాలువంచు కోవాలని పిలుపునివ్వడంతో నాయకులు పలుచోట్ల చురుగ్గా పర్యటించి పరిస్థితిని సమీక్షిస్తున్నారు. పోలీసులతో కలసి ప్రజలు బయటకు రాకుండా కట్టడి చేస్తున్నారు. గ్రామంలో కొత్త వ్యక్తులుగా రానివ్యక్తులుదా అడ్డుకట్ట వేస్తున్నారు. పిరంత గ్రామాల ప్రజలకు కరోనా వైరస్ గురించి అవగాహన కల్పిస్తున్నారు. వాహనాలను ఎక్కడికక్కడ కట్టడి చేసేందుకు సిద్ధమవుతు న్నాయి. ఒక ఊరి ప్రజలు మరో ఊరికి వెళ్లేందుకు అనుమతించడం లేదు. మేము మీ గ్రామానికి రాము.. మీరు మా గ్రామానికి రావొద్దంటూ పక్కాలుగు ప్రదర్శిస్తూ అవగాహన కల్పిస్తున్నారు.అనేక ప్రాంతాల్లో గ్రామంలోకి వస్తే జరిమానా విధిస్తామని బోర్డులు ఏర్పాటు చేసుకున్నారు. అనేక మందులలో గ్రామాలు ఇప్పటికే స్వీయ నిర్భంధం పాటిస్తున్నాయి. గ్రామాల్లోకి ఎవరూ రాకుండా అడ్డకట్ట వేస్తున్నారు. ఇప్పటికే అనేక ప్రాంతాల్లో వాహనదారులను అడ్డగించి వెనక్కి పంపిస్తున్నారు. గిరిజన గ్రామాల్లో స

రి.మమబూబాబాద్ జిల్లా గూడూరు హెల్త్ సెంటర్‌లో శానిటేషన్ పనులను పరిశీలించిన మంత్రి సత్యవతి రాథోడ్

స్వచ్ఛతకు ప్రాధాన్యం ఇవ్వాలి

ప్రజలు ఇళ్లు వదిలి బయటకు రావద్దు:మంత్రి సత్యవతి

మహబూబాబాద్,మార్చి27(ఆర్ఎన్ఎ): ఆసుపత్రులలో పాటు వీధులను క్లీన్‌గా ఉంచాలని రాష్ట్ర గిరిజన సంక్షేమ, స్త్రీ – శిశు సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి సత్యవతి రాథోడ్ అన్నారు. ప్రజలు వీధులోకి రాకుండా లాక్‌డౌన్‌లో భాగంగా గృహనిర్బంధంలో ఉన్నందున పారిశుద్ధ్య పనులు చాలామేరకు జరుగుతున్నవని అన్నారు. ఇదే అదనుగా పారిశుధ్యానికి ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. శుక్రవారం మంత్రి మహబూబాబాద్, ములుగు జిల్లాల్లో పర్యటించారు. ఉదయం మహబూబాబాద్ జిల్లా కంబాలపల్లి గ్రామంలో శానిటేషన్ పనులను అమె పరిశీలించారు.గూడూరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో కరోనా వైరస్ నివారణకు తీసుకుంటున్న చర్యలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలు తమకుకూడుగా శుభ్రంగా ఉండాలన్నారు. పరిశుభ్రతను పాటించాలని సూచించారు. శుభ్రధా మోదీ, సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు కరోనా నుంచి కట్టడికి లాక్‌డౌన్ నిర్బంధంలో ఉండి మానవులు ధరించాలన్నారు. చేతులు పరిశుభ్రంగా కడుక్కోవాలన్నారు. ఇంట్లో ఎవరైనా వ్యక్తులకు జ్వరం, దగ్గు, శ్వాసకోశ సంబంధిత ఇబ్బందులు ఏర్పడితే 108 నాహనానికి కాల్ చేసి దవాఖానకు వెళ్లాలని సూచించారు. తాత్కాలిక బస్టేషన్ వార్డులో తీసుకుంటున్న జాగ్రత్తలను, వసతులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కరోనా నివారణకు తీసుకుంటున్న జాగ్రత్తలు తెలుసుకుని ప్రభుత్వ నిబంధనలు కచ్చితంగా పాటించాలని సూచించారు.

పల్లె ప్రగతి స్ఫూర్తితో కరోనాపై యుద్ధం

స్వీయ నియంత్రణ పాటిస్తే కరోనాను దూరం చేయొచ్చు
ప్రజలు కలిసికట్టుగా ముందుకు సాగుతున్నారు
ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్

హైదరాబాద్,మార్చి27(ఆర్ఎన్ఎ): కరోనా వైరస్ కట్టడికి తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు దేశానికి స్ఫూర్తిగా నిలుస్తున్నాయని రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. కరోనా నియంత్రణ చర్యలో వైద్యులు, మెడికల్, పారిశుద్ధ్య సిబ్బంది, మీడియా, పోలీసులు, ఉద్యోగులు, ప్రజలు కలిసికట్టుగా ముందుకు సాగుతున్నారని ఆయన పేర్కొన్నారు. కరోనా వైరస్‌ను తుదముట్టించే దాకా ఎవరూ కూడా నిత్రమించకూడదని ఆయన పిలుపునిచ్చారు. ఎవరికి వారే స్వీయ నియంత్రణ పాటిస్తే కరోనాను దూరం చేసుకున్నట్టే అని తెలిపారు.కరోనా మహమ్మారిని అంతమం చందించే వరకు ఇదే స్ఫూర్తిగా గ్రామాల్లో, పట్టణాల్లో కొనసాగించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సీఎం కేసీఆర్ దూరదృష్టితో అమలు చేస్తున్న కార్యక్రమాలు మంచి ఫలితాలను ఇస్తున్నాయని వినోద్ కుమార్ తెలిపారు. వ్యక్తిగత పరిశుభ్రత కూడా ముఖ్యమేనని ఆయన చెప్పారు. కరోనతో స్వీయ నియంత్రణతో మానవాళికి శ్రీరామరక్ష అనే వాస్తవాన్ని ఎవరూ కూడా విస్మరించవద్దని వినోద్ విజ్ఞప్తి చేశారు. కరోనా వ్యాప్తి చెందకుండా గ్రామాల్లో సర్పంచ్‌లు, వార్డు మెంబర్లు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, యువజన సంఘాలు,మహిళలు,పెద్దలు, ప్రజలు విశేషంగా కృషి చేస్తున్నారని ఆయన తెలిపారు. కరోనా మహమ్మారి గ్రామాల్లో కట్టడిగా ఉంటే పట్టణాలు తట్టుకుంటాయని ఆయన అన్నారు. ప్రతి అంశంలోనూ గ్రామాలు పట్టణాలు, నగరాలకు ఆదర్శమని ఆయన తెలిపారు. పల్లె ప్రగతి ద్వారా గ్రామాల్లో ఆహ్లాదకరమైన వాతావరణం నెలకొందన్నారు. ఏజేణంలో చూసిన ప్రతి అంశంలో సీఎం కేసీఆర్ దూరదృష్టితో అమలుచేస్తున్న కార్యక్రమాలు మనకళ్ల ఎదుట సాక్షాత్కరిస్తున్నాయని వినోద్‌కుమార్ వివరించారు. పల్లె ప్రగతి కార్యక్రమాల్లో గ్రామాల్లో ప్రజలు స్వచ్ఛందంగా కలిసిన తరహాలోనే కరోనా పై కూడా అదే స్ఫూర్తితో నమ్మిన్న నియంత్రణచర్యలు చేపడుతున్నారని వినోద్‌కుమార్ సంతోషం వ్యక్తం చేశారు. కరోనా వైరస్ గ్రామాలకు, కాలనీల్లో వ్యాప్తిచెందకుండా ఆయా ప్రాంతాల వాసులు బయట వ్యక్తులు రాకుండా దిగ్బంధం వలే కార్యక్రమాలు చేపడుతుండడం హర్షణీయమన్నారు. రాబోయే రోజులు మరింత క్లిష్టతరమైనవని, రాష్ట్రంలోని ప్రతి ఒక్కరూ కఠినమైన దీక్షతో వ్యవహరించి కరోనా వైరస్‌ను పారదోలేందుకు గట్టి చర్యలు తీసుకోవాలని వినోద్‌కుమార్‌విజ్ఞప్తిచేశారు.

విద్యుత్ ఉద్యోగులకు ఆటంకం కలిగించకండి

డిజిపిని కోరిన ట్రాన్స్‌కో, జెన్‌కో సీఎండి ప్రభాకరరావు

హైదరాబాద్,మార్చి27(ఆర్ఎన్ఎ): విద్యుత్ ఉద్యోగులు తమ విధులు నిర్వహించేటానికి పోలీసులు సహకరించాలని ట్రాన్స్‌కో, జెన్‌కో సీఎండి ప్రభాకరరావు డీజీపీ మహేందర్‌రెడ్డిని కోరారు. విద్యుత్ ఫ్రాంటిలు, సబ్‌స్టేషన్‌లు, లైవ్‌లో విద్యుత్‌నిఖ్యంది మీద్యుల వారీగా విధులు నిర్వహిస్తారని అన్నారు.

ఆయన తెలంగాణ లాక్‌డౌనేసమ్యంలో వారి విధులకు ఆటంకం కలగకుండా పోలీసులు సహకరించాలని కోరారు. వారు విధులకు వచ్చి వెళ్లడానికి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. ఈ సందర్భంగా డీజీపీ మహేందర్‌రెడ్డి స్పందిస్తూ విద్యుత్ ఉద్యోగులు ఏ స్థాయి వారైనాసరే, వి సమయంలో అయినా సరే తమ గుర్తింపు కార్డులు చూపిస్తే విధులకు హాజరయ్యే అధికారులకు డీజీపీ అదేశించారు. విద్యుత్‌కు ద్యోగులు నకాలంలో విధులకు హాజరయితేనే కరెంట్ ఉంటుందని, లేదంటే రాష్ట్రం అంధకారం అవుతుందని డీజీపీ అన్నారు.

ఈ విషయాన్ని గుర్తించలన్నారు. వైద్య, విద్యుత్, శానిటరీ,మంచినీటినరఫరా, సీవరేజీ, మీడియా తదితర వ్యవస్థలను అత్యవసరమైనవిగా గుర్తించాలన్నారు. అత్యవసర సర్వీసులో ఉన్నవారు తమ గుర్తింపు కార్డులు చూపిస్తే పోలీసులు సహకరిస్తారని ఆయన తెలిపారు.

విరాళం మొత్తం పెంచిన ప్రభాస్

కేంద్రానికి మూడు కోట్లు..రాష్ట్రాలకు కోటి

హైదరాబాద్,మార్చి27(ఆర్ఎన్ఎ): కరోనా మహమ్మారితో ప్రపంచ వ్యాప్తంగా ప్రజలందరూ తీవ్ర భయందోళనలో మునిగిపోయిన తరుణంలో ప్రభుత్వం 21 రోజుల లాక్ డౌన్ ప్రకటించింది. ఈ క్లిష్ట పరిస్థితులలో కరోనాపై పోరాటానికి, ప్రభుత్వాలు పాటిస్తున్న నివారణ చర్యలకు తన వంతు బాధ్యతగా యంగ్ రెబల్‌స్టార్ ప్రభాస్ పీఎమ్ రిలీఫ్ ఫండ్‌కి 3 కోట్ల రూపాయలు, ఆంధ్రప్రదేశ్ సీఎం రిలీఫ్ ఫండ్‌కి 50 లక్షల రూపాయలు, తెలంగాణ సీఎం రిలీఫ్ ఫండ్‌కి 50 లక్షల రూపాయలు, మొత్తం కలిపి 4 కోట్ల రూపాయల విరాళం ఇస్తున్నట్లు ప్రకటించారు. ఇటువంటి పరిస్థితులలో ప్రభుత్వ సూచన మేరకు సోషల్ డిస్టెన్స్ పాటించాలని, అందరూ సురక్షితంగా తమ ఇళ్ల పద్దనే ఉండాలని ప్రభాస్ ప్రజలను కోరారు ప్రభాస్. ఇదిలవే తన కొత్త సినిమాకు సంబంధించి జార్జియా షెడ్యూల్ పూర్తి చేసుకున్న హైదరాబాద్ చేరుకున్న దాన్లో ప్రస్తుతం స్వీయ నిర్బంధంలో ఉన్న సంగతి తెలిసిందే.

సామాజిక దూరంతోనే కరోనా కట్టడి

-లండన్ కాలేజీ పరిశోధకుల వెల్లడి

హైదరాబాద్,మార్చి27(ఆర్ఎన్ఎ): కరోనా వైరస్ నియంత్రణకు ప్రపంచదేశాలు కఠిన చర్యలు అమలు చేస్తే కనీసం మూడు కోట్ల మందిని రక్షించుకునే అవకాశం ఉందని లండన్‌కు చెందిన ఇంపీరియల్ కాలేజీ పరిశోధకులు పేర్కొన్నారు. ప్రపంచదేశాలు ఏమేరా చేయలేని పక్షంలో.. ఈ విదారే సుమారు 4 కోట్ల మంది మరణించే ప్రమాదం ఉందని ఆ పరిశోధకులు హెచ్చరించారు. అయితే సామాజిక దూరం పాటించడం వల్ల కనీసం మరణాల సంఖ్యను సగానికి తగ్గించవచ్చు అని తెలిపారు. వీలైనంత త్వరగా ఆయా దేశాలు మరిన్ని కఠిన నిర్ణయాలు అమలు చేస్తే కోట్లాది మందికి మేలు జరుగుతుందని చెప్పారు. పరీక్షలు నిర్వహించడం, కేసులను బహిరేలే చేయడం, సామాజిక దూరాన్ని పాటించడం వల్ల వైరస్ సంక్రమణ అరికట్టవచ్చు అన్నారు. వైరస్ ప్రజలందరి వల్ల అభివృద్ధి చెందుతున్న దేశాలు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. మహమ్మారి వల్ల మొత్తం 202 దేశాల్లో పరిస్థితి ఎలా ఉంటుందో వారు అధ్యయనం చేశారు. వైనా డేటాతో పోలుస్తూ వారు ఈ అంచనా వేశారు.

స్టే ఆర్డర్ల గడువు మరో మూడు నెలలు పొడిగింపు

హైకోర్టు కీలక నిర్ణయం

హైదరాబాద్,మార్చి27(ఆర్ఎన్ఎ): కరోనా వైరస్ నేపథ్యంలో తెలంగాణలో లాక్‌డౌన్ కొనసాగుతున్న తరుణంలో రాష్ట్ర హైకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. వివిధ కేసుల్లో స్టే ఆర్డర్ గడువును 3 నెలలకు పొడిగించింది. జూన్ 7వ తేదీ వరకు స్టే ఆర్డర్ కొనసాగింపు ఉంటుందని పేర్కొంది. ఈ నెల 20తో ముగిసిన కేసుల్లో స్టే ఆర్డర్ గడువును పొడిగిస్తూ ఈ మేరకు న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది.

లాక్‌డౌన్‌పై పోలీసులు తనిఖీలు

భయపడి పారిపోతూ కిందపడి యువకుడు మృతి

కర్నూలు,మార్చి27(ఆర్ఎన్ఎ): ఆదోని మండల పరిధిలోని పెద్దహరివాణం గ్రామానికి చెందిన వీరభద్ర స్వామి(21) పోలీసులను చూసి పరుగులు తీస్తూ కింద పడి అక్కడికక్కడే మృతి చెందిన ఘటన గురువారం రాత్రి చోటుచేసుకుంది. మృతుడి బంధువులు, పోలీసులు తెలిపిన వివరాలు.. పోలీసులు లాక్‌డౌన్ పరిస్థితిని పర్యవేక్షించేందుకు హరివాణంలో గ్రామానికి వెళ్లారు. పోలీసులను చూసి బసికి కట్ట వద్ద కూర్చున్న వీరభద్రస్వామితో పాటు మరి కొందరు పరుగులు తీశారు. ఈక్రమంలో వీరభద్ర స్వామి కిందపడి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి కణతపై చిన్న గాయం ఉంది. ఒక్కగానొక్క కొడుకు మృతి చెందడంతో తల్లిదండ్రులు జంగమ గౌరమ్మ, సిద్దయ్య స్వామి కన్నీరు, మున్నీరుగా విలపిస్తారు. ఇన్సు ఎస్ఐ ఆశాలత ఘటనా స్థలికి చేరుకుని పరిశీలించారు. పోలీసుల తీరు వల్లే ఈ ఘటన చోటుచేసుకుందని కొందరు విమర్శిస్తున్నందగా, ప్రజల బాగుకోసం లాక్ డౌనను సంపూర్ణంగా అమలు చేసేందుకు పోలీసుల కఠినంగా వ్యవహరించడంలో తప్పేముందని మరికొందరు పేర్కొంటున్నారు.

ఉజ్జయిని పోలీస్ అధికారి అత్యుత్సాహం

బయటకు వస్తే కాల్చేస్తానని హెచ్చరిక

ఆయనపై చర్యలకు ఆదేశించిన జిల్లా ఎస్పీ,భోపాల్,మార్చి27(ఆర్ఎన్ఎ): లాక్‌డౌన్ నేపథ్యంలో కొంత మంది పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారు. దురనుగా ప్రవర్తిస్తూ ప్రజలను భయాందోళనకు గురిచేస్తున్నారు. మధ్యప్రదేశ్‌లోని ఉజ్జయినిలో పీరంగం సృష్టించిన పోలీసు అధికారిపై సస్పెన్షన్ వేటు పడింది. లాక్‌డౌన్ నిబంధనలు ఉల్లంఘించి బయటకు వస్తే కాల్చి చంపుతానని మహిద్‌పూర్ స్టేషన్ హౌస్ అధికారి సంజయ్ వర్మపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకున్నారు. ఆయనను పోలీసు లైన్‌కు అటాచ్ చేస్తూ ఎస్పీ సచిన్ అతుల్‌కర్ ఆదేశించారు. నా మాట విని మీరంతా ఇళ్లలోనే ఉండండి. నా మాటలు బేఖాతరు చేసి బయటకు వస్తే కాల్చి చంపుతాం. నేను పెర్చి షూటరిని. తుపాకితో గురి చూసి కాల్చాడానికి నాకు ఏదు సెక్కన్లకు మించి సమయం పట్టదు' అంటూ తన పర్సనల్ మొబైల్ నంబర్ నుంచి వాట్సప్‌లో సంజయ్ వర్మ హెచ్చరించారు. షూటింగ్‌లో తాను రజత పతకం గెలుచుకున్నానని, ఆ విషయం గుర్తుపెట్టుకోవాలని స్థానికులను తీవ్రంగా హెచ్చరిస్తూ మరో మెసేజ్ పెట్టారు. అంతేకాదు తన సందేశాన్ని వాట్సప్ గ్రూపులో షార్లర్డ్ చేయాలని నూచించారు. ఈ విషయం ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లడంతో ఆయనపై చర్య తీసుకున్నారు. ఇందోర్‌లో గురువారం 65 ఏళ్ల వ్యక్తి మృతి చెందడంతో మధ్యప్రదేశ్‌లో కరోనా మరణాల సంఖ్య రెండుకు చేరింది.

ఆర్థిక మాంద్యంపై మూడీస్ అంచనాలు

భారత జీడీపీ రేటు 2.5 శాతానికి పరిమితం
కరోనా వైరస్ భయాల మధ్య మూడీస్ తాజా అంచనాలు

న్యూఢిల్లీ,మార్చి27(ఆర్ఎన్ఎ): కరోనా మహమ్మారిపై ప్రపంచ దేశాలు యుద్ధాన్ని అప్రతిహతంగా కొనసాగిస్తున్నాయి. ఒకవైపు కరోనా వైరస్, మరోవైపు లాక్‌డౌన్ పరిస్థితుల మధ్య ప్రపంచ ఆర్థికవ్యవస్థ మరింత మాంద్యంలోకి జారిపోతోంది. అనేక కీలక పరిణామాలు సంక్లోభంలోకి మారుపబోతున్నాయి. ఈ అంధోళనల నేపథ్యంలో ప్రముఖ రేటింగ్ సంస్థ మూడీస్ సంచలన విషయాన్ని ప్రకటించింది. 2020 ఆర్థిక సంవత్సరంలో భారత జీడీపీ రేటు 2.5 శాతానికి పరిమితమయ్యే అవకాశాలు ఉన్నాయని తెలిపింది. విస్తృతంగా వ్యాప్తి చెందుతున్న కరోనా వైరస్ భయాల మధ్య మూడీస్ తాజాగా ఈ అంచనాలను వెల్లడించింది. రాబోయే రెండు, మూడు త్రైమాసికాలు భారతదేశంలో అన్ని రంగాలు తీవ్రంగా ప్రభావం చెందనుండంతో.. జీడీపీ వృద్ధి రేటు అంచనాలో భారీగా కోత పడనుందని తెలిపింది. భారత జీడీపీ వృద్ధి రేటు మరింత కనిష్టానికి పడిపోవ ఖందని అంచనా వేసింది. ఒక దశలో 8 శాతం హైగా వృద్ధి రేటుకో దూసుకుపోయిన భారత జీడీపీ 2019 లో 5 శాతానికి చేరింది. ఇపుడు 5 శాతం మార్పును అందుకోవడం కూడా కష్టంగా మారిపోయింది. పారిశ్రామిక రంగంతో పాటు వాహన రంగాలు కుదేలు కావడం ఇందుకు ప్రధాన కారణంగా చేస్తోంది. మరోవైపు దేశవ్యాప్తంగా అమలవుతున్న లాక్‌డౌన్ కారణంగా ప్రస్తుత త్రైమాసికంలో జీడీపీ వృద్ధి కేవలం 1 శాతానికి పడిపోతుందని ఐఎన్జీ గ్రూప్, దాయిష్ బ్యాంకు సహా పలువురు ఆర్థికవేత్తలు భావిస్తున్నారు. ఏప్రిల్–జూన్ నెలల్లో నిజమైన జీడీపీ వృద్ధి కుప్పకూలనుందని, వైనా అనుభవంతో వారికి ప్రాతిపదికన 5 శాతం లేదా అంతకంటే దిగువకు చేరుతుందని దాయిష్ బ్యాంక్ చీఫ్ ఎకనామిస్ట్ కౌశిక్ దాస్ అంచనా వేశారు.

హైదరాబాద్‌ను కలవర పెడుతున్న కరోనా

చాపకింది నీరులా వసి÷–తస్తున్న వ్యాధి
నగరంలో ప్రజలు బయటకు రాకుండా కఠిన చర్యలు
లాక్‌డౌన్ ఛచ్చితంగా అమలు చేస్తున్న పోలీసులు

హైదరాబాద్,మార్చి27(ఆర్ఎన్ఎ): హైదరాబాద్‌లో మెల్లగా కరోనా బాధితుల సంఖ్య పెరుగుతోంది. మెల్లగా జిహెచంఎసి పరిధి రెడ్ జోన్‌లోకి వెళుతోంది. హైదరాబాద్‌లో కఠినంగా లాక్‌డౌన్ అమలు చేస్తున్నా ప్రజలు గుంపులుగుంపులుగా బయటకు రావడం అధికారులకు తలనొప్పిగా మారింది. తాజాగా సికింద్రాబాద్ బౌద్ధ నగర్‌లో ఓ వ్యక్తికి కరోనా పాజిటివ్ ఉన్నట్లు గుర్తించారు. రంగారెడ్డి జిల్లాకోకాపేటకు చెందిన వ్యక్తి (49) ఇటీవల లండన్ నుంచి సిటీకి చేరుకున్నారు. కరోనా లక్షణాలతో బాధపడుతుండటంతో ఆయనకు ఈ నెల 24న వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయగా పాజిటివ్ వచ్చింది. 25న ఆయన భార్య (43)కు పరీక్షలు చేయగా పాజిటివ్ వచ్చింది. నిజాంకి అమెరికా వెళ్లేదుకు కాబి భర్త నుంచి ఆమెకు వైరస్ సోకినట్టు తేలింది.తాజాగా గురువారం దోమలగూడకు చెందిన వైద్యదంపతులిద్దరికీ కరోనా పాజిటివ్ నిర్ధారణ అయింది. నిజాంకి పిరిద్దరూ విదేశాలకు వెళ్లి వచ్చిన నేపథ్యం లేదు. స్థానికంగా వేరే వ్యక్తుల నుంచి వీరికి సోకినట్టు సమాచారం. పిరిద్దరూ సిటీలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో పనిచేస్తున్నారు. దంపతులిద్దరూ ఇటీవల దేశంలోని పలు ప్రాంతాల్లో పర్యటించడం గమనార్హం. మలక్‌పేట క్వర్టర్ పరిధిలోని శాలివాహననగర్, మాదన్నపేట, మలక్‌పేట, గడ్డిఅన్నారం, జాంబాగ్ పార్క్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో విదేశాల నుంచి వచ్చిన 203మంది ఉన్నట్లు గుర్తించారు. వీరిలో ఇంకా 21మంది జాడ తెలియారేదు. ఇప్పటికే 181మంది హోం క్వారంటైన్‌లో ఉన్నారు. ఇందులో అమెరికా నుంచి వచ్చి మాదన్నపేట పూర్వోదయకాలనీలో నివాసముంటున్న వ్యక్తికి జరిపిన వైద్యపరీక్షల్లో పాజిటివ్ వచ్చినప్పటికీ బయారంగగా సంచరిస్తున్నట్లు గుర్తించిన వైద్య బృందం పోలీసుల సహాయంతో విరాఠాబాద్‌లోని ఐసోలేషన్ సెంటర్‌కు తరలించారు. అనంతరం దాదావు 258మంది వైద్య సిబ్బంది పూర్వోదయకాలనీలోని 3,785ఇళ్లలోని వారికి వైద్య పరీక్షలు నిర్వహించారు. కరోనా గ్రేటర్‌లో చాపకింద సీరులా విస్తరిస్తోంద నేందుకు ఒక్కొక్కటిగా వెలుగుచూస్తున్న పాజిటివ్ కేసులే నిదర్శనం. తెలంగాణలో ఇప్పటివరకు 45 కరోనా పాజిటివ్ కేసులు నమోదు కాగా.. వీటిలో 27 కేసులు హైదరాబాద్,రంగారెడ్డి మేడ్చల్ జిల్లాల పరిధిలోనే కావడం నగరవాసులను భయాందోళనకు గురి చేస్తోంది. విదేశాలకు వెళ్లినవారి నేపథ్యం లేకపోయినప్పటికీ ఇద్దరు గృహిణులు, ఓ యువకుడు ఈ మహమ్మారి బారిన పడ్డారు. తాజాగా దోమలగూడకు చెందిన వైద్య దంపతులకు కరోనా పాజిటివ్ నిర్ధారణ అయింది. రంగారెడ్డి జిల్లా మణికొండకు చెందిన యువకుడు (34) వారిని 14నిన్నటి నుంచి హైదరాబాద్‌కు చేరుకున్నాడు. ఈ నెల 22న ఆయనకు కరోనా పాజిటివ్ నిర్ధారణ అయింది.ఇతని నుంచి ఆయన తల్లి (64)కివైరస్ సోకింది. 24న ఆమెకు పాజిటివ్ నిర్ధారణ అయింది. విదేశాలకువెళ్లి వచ్చిన దాఖలా కూడా ఈమెకు లేదు.

తొలి మూడునెలల బడ్జెట్‌కు ఆర్డినెన్స్

కరోనాపై పోరుకు కేబినేట్ సబ్‌కమిటీ
ఎపికి రావాలనుకున్న వారు క్వారంటైన్‌లో ఉండాల్సిందే
సిఎం జగన్ అధ్యక్షతన కేబినేట్ భేటీలో కీలక నిర్ణయాలు
వివరాలు వెల్లడించిన మంత్రి పేర్ని నాని

అమరావతి,మార్చి27(ఆర్ఎన్ఎ): కరోనా నియంత్రణకు క్యాబినేట్ సబ్‌కమిటీ ఏర్పాటుతో పాటు, మూడు నెలల బడ్జెట్‌కు ఎపి క్యాబినేట్ ఆమోదించింది. అసెంబ్లీ సమావేశాలకు అవకాశం లేనందున తొలి మూడు నెలల కోసం ఆర్డినెన్స్‌కు ఆదేశించాలని కేబినేట్ నిర్ణయించింది. సిఎం జెవైస్ జగన్ అధ్యక్షతన కేబినేట్ భేటీలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ భేటీలో భాగంగా కరోనా వైరస్ వ్యాప్తి నివారణ నిరంతర పర్యవేక్షణకు కమిటీని ఏర్పాటు చేయరం జరిగింది.ఐదుగురు మంత్రులతో ఏపీ సర్కార్ కమిటీ వేసింది. ఈ కమిటీలో వైద్య ఆరోగ్య శాఖా మంత్రి ఆళ్ల నాని, ఆర్థికమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్, బొత్స సత్యనారాయణ, మేకతోటి సుచరిత, కన్నబాబు సభ్యులుగా ఉన్నారు. ప్రతి రోజూ వైద్య ఆరోగ్యశాఖ ఇచ్చే నివేదికలతో సమావేశం నిర్వహించాల అవసరమైన మేరకు చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా కమిటీ సభ్యులకు సీఎం జగన్ ఆదేశించారు. కేబినేట్ నిర్ణయాలను మంత్రి పేర్ని నాని వివరించారు. పద్నాలుగు రోజుల క్వారంటైన్‌కు రెడీ అయితే ఎక్కడి నుంచైన ప్రవాసాంధ్రులు తమ సొంత ప్రాంతాలకు రావాలని లేకపోతే ఎక్కడి వారక్కడే లాక్ డౌన్ పీరియడ్ ముగిసే వరకు వుండిపోవాలని అన్నారు. కరోనాపై పోరాడేందుకు ఐదుగురు మంత్రులు, 10 మంది ఐఏఎస్‌లు.. నలుగురు సీఎంవో సిబ్బందితో టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు. జిల్లా, నియోజకవర్గస్థాయిలో కూడా ప్రత్యేక టాస్క్‌ఫోర్స్. మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారుల సమన్వయంతో టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేయనున్నారు. వాలంటీర్లు, ఎఎన్ఎంలు, ఆశావర్కర్ల ద్వారా గ్రామాల్లో సర్వే నిర్వహించనున్నారు. ఇతర రాష్ట్రాల్లో చిక్కుకున్న ఏపీ వాసులను అక్కడే ఉంచి.. వారికి వసతి, భోజన సౌకర్యాలు కల్పించేలా ఆయా రాష్ట్ర ప్రభుత్వాలతో సంప్రదింపులు జరపాలని మంత్రులు, ఉన్నతాధికారులను సీఎం జగన్ ఆదేశించారు. ఒకవేళ ఆయా రాష్ట్రం వసతి కల్పించకుంటే మన ప్రభుత్వమే ఆ ఖర్చు భరించాలని కేబినెట్ భేటీలో నిర్ణయించారు. అత్యవసర పరిస్థితిని ప్రతి ఒక్కరు అర్థం చేసుకోవాలని ఇతర రాష్ట్రాలు,దేశ, విదేశాలలో వున్న ప్రవాసాంధ్రులను ఏపి ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది.

బడ్జెట్‌కు గ్రీన్ సిగ్నల్..

మూడు నెలల బ్జడెట్‌కు ఆమోదం తీసుకుంటూ ఆర్డినెన్స్ జారీకి కేబినెట్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. కరోనా వైరస్ వ్యాప్తి నిరోధనకి తీసుకుంటున్న చర్యలపై కేబినెట్ సబ్ కమిటీకి వైద్యరాశా ఉన్నతాధికారులు వివరించారు. కరోనా వైరస్ వ్యాప్తి నిరోధక చర్యలపై ప్రజలకు రూ. 2 కోట్లు కేటాయించడం జరిగింది. ఆర్థిక ప్రగతి కుదేలైందని కెబినెట్ అభిప్రాయపడింది. ఆర్థికంగా దేశానికి, రాష్ట్రాలకూ కోలుకోలేని దెబ్బ తగిలిందన్న సీఎం జగన్ ఈ భేటీలో మంత్రులకు వివరించారు. నిరోధక చర్యలపై అవసరమైన ఖర్చుకి వెనకాడవద్దని ఈ సందర్భంగా సీఎం తేల్చిచెప్పారు. ఇతర రాష్ట్రాల్లో చిక్కుకున్న ఏపీ వాసులను అక్కడే ఉంచి.. వారికి వసతి, భోజన సౌకర్యాలు కల్పించేలా ఆయా రాష్ట్ర ప్రభుత్వాలతో సంప్రదింపులు జరపాలని మంత్రులు, ఉన్నతాధికారులను సీఎం ఆదేశించారు. విదిధ రాష్ట్రాల్లో చిక్కుకున్న వారికీ ఆ రాష్ట్రం వసతి కల్పించకుంటే.. మన ప్రభుత్వమే ఆ ఖర్చు భరించాలని కేబినెట్ భేటీలో నిర్ణయించారు. ఇదిలా ఉంటే.. కాళీలో చిక్కుకున్న తెలుగు వారిని అక్కడి యూపీ, ఏపీ ప్రభుత్వాలు భోజన సౌకర్యాలు చేయనున్నాయి.

కాగా.. ఖల్లుకూడా లేకుండా రోడ్లపైనే నివసించే వారికోసం ఏపీ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది. వారిని కల్యాణ మండపాలకు తరలించి అక్కడే వారికి ఏపీ ప్రభుత్వం భోజన ఏర్పాట్లు చేయనున్నది.

కేబినెట్ భేటీ అనంతరం మంత్రి పేర్ని నాని మీడియాతో మాట్లాడుతూ.. ఈ భేటీలో కరోనా నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించామన్నారు. ప్రతి నియోజకవర్గంలో 100 పడకలను ఏర్పాటు చేశామని, జిల్లాల్లో 200 పడకలను ఏర్పాటు చేశామని అన్నారు. విశాఖ, విజయవాడ, తిరుపతి, నెల్లూరులో కరోనా ఆస్పత్రులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రాష్ట్రంలో నరుకుల రవాణా వాహనాలను అనుమతిస్తున్నామని చెప్పారు. ప్రతి ఒక్కరూ తమవంతు బాధ్యతగా సామాజిక దూరం పాటించాలని మంత్రి నూచించారు. 14రోజుల క్వారంటైన్‌లో ఉండేందుకు సిద్ధమైతే.. వారిని రాష్ట్రంలోకి అనుమతిస్తాం. 40 ఏళ్ల ఇండస్ట్రీ చంద్రబాబు దురాగ్రర్గంగా మాట్లాడుతున్నారు. హైదరాబాద్‌లో నివాసం ఉండే చంద్రబాబుకు ఆంధ్రప్రదేశ్ గురించి ఏం తెలుసు?. మార్చి 10న వాలంటీర్లతో జరిగిన సర్వేలో 15వేల మంది ఉన్నారని తెలిసింది. రెండోసారి జరిగిన సర్వేలో 28వేలుగా అనుమతిస్తాం. ఎలాంటి వైద్య ప్రజల విషయంలో కూడా బాబు రాజకీయాలకు వాడుకుంటున్నారని మండిపడ్డారు.

ఎసిల వాడకం తగ్గించాలి

ఉద్యోగులకు అధికారుల సూచన

హైదరాబాద్,మార్చి27(ఆర్ఎన్ఎ): కరోనా వ్యాప్తిని అరికట్టడంలో భాగంగా ఏసీల వాడకాన్ని నియంత్రణ ఉండాలని అన్ని మంనిసిలే, అన్ని డెపలమెంటలోని అన్ని విభాగాల అధికారులకు ప్రభుత్వం సూచించింది. ఈ మేరకు ప్రభుత్వ కార్యదర్శి సుదర్శన్‌రెడ్డి ఓ ప్రకటనను విడుదల చేశారు. కరోనా వైరస్ వ్యాప్తికి దోహదపడే ప్రతి ఒక్క దానిపై నియంత్రణ ఉండాలన్నారు. దీనిలో భాగంగా గవర్నమెంట్ ఆఫీసుల్లో ఏసీల వాడకాన్ని దాదావు తగ్గించాలని కోరారు. ఆఫీసుల గదుల్లోకి వెలుతురు, గాలి వచ్చేలా కిటికీలను తెరవి ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులు సూచించారు. కరోనా వైరస్ వ్యాప్తిని అరికట్టేందుకు అత్యవసరమైతే తప్ప ఏసీలు వాడొద్దని అధికారులు తెలిపారు.

Printed, Published and owned by VEENADAS,at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana. Published at SRT-74,Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas, Ph.No.040- 2766 2477. RNI No.52865/93. E-mail :netinijam93@gmail.com